ANDHRA JYOTI VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.
ఒక మాసానికి	4-62	5-34
మూడు మాసాలకు	13-86	16-02
ఆరు మాసాలకు	27-72	32-04
సంవత్సరానికి	55-44	64-08

వర్క్స్ లేషన్ మేనేజర్.

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD 121661

ఘంటా చుట్టలు
శ్రేష్ఠమైనవి.
ఎందుకంటె ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ జీర్ణశక్తికి తోడ్పడును.
Depot N.H.R. Nagar 4Lane. GUNTUR
రేవతి టుబాకో కంపెనీ, గొలిగూడ, హైదరాబాద్ (A. P.)

సంపుటి 12 :: సంచిక 53 | విజయవాడ, ఆగస్టు 23, 1971 సోమవారం | 6 పేజీలు :: 15 పైసలు

యూనివర్శిటీల, పరిశ్రమల మధ్య సమన్వయానికి శాశ్వత సంస్థ

సాంకేతిక విజ్ఞానంలో ఇండియా స్వయంశక్తిని పొందడానికి ఇదే మార్గమని శ్రీ కుమారమంగళం సూచన

'రూపాయి-డాలరు రేటు మారబోదు'- ఇండియా ప్రభుత్వం అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

అమెరికన్ డాలర్‌తో రూపాయి మారకం రేటులో మార్పు లేదని నేడిక్కడ ఇండియా ప్రభుత్వం జారీచేసిన ప్రకటన తెల్పుతున్నది.

ప్రపంచ ద్రవ్యమారకంలో పదేపదే సంభవించే సంక్షోభాలను పరిష్కరించడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ చేసే ప్రయత్నాలలో ఎట్టిచర్య గైకొన్నా ఇండియా సహకరిస్తుంది.

స్టెర్లింగ్‌తో రూపాయి మారకం రేటులో కొన్ని హెచ్చుతగ్గులు వుండడానికి అవకాశ మిచ్చినట్లు, ఈ వ్యత్యాసాలు స్టెర్లింగ్‌తో 2.38 డాల్లు నుంచి 2.42 డాలర్ల వరకు వుండవచ్చునని ఈ ప్రకటన వివరిస్తున్నది.

అంతర్జాతీయ ద్రవ్య రంగాలలో ఇటీవల సంభవించిన పరిణామాలను పురస్కరించుకొని దేశరక్షణశాఖ ఇట్టిప్రకటన చేసింది.

కడచిన కొంత కాలంలో పెక్కు దేశాలలో విదేశద్రవ్య మారకపు మార్కెట్లు వని చేయడం లేదని వాటిలో పెక్కింటిని రేపటి నుంచి ప్రారంభించగలరని భావిస్తున్నారని. పెక్కు దేశాల కరెన్సీల మధ్య మారకంరేట్లలో కొన్ని మార్పులు అమలులోకి రావచ్చునని ఈ ప్రకటన తెల్పుతున్నది.

స్టర్లింగ్ మారకం విలువలో మార్పు వుండబోదని బ్రిటిష్ అధికారులు ప్రకటించారని, ఎస్తుతానికి 2.40 డాల్లు ఒక పౌండు స్టెర్లింగ్‌తో సమానం కాగలవని. అయితే, ద్రవ్యమారకాలు ఇప్పటి పరిమితులకు విధిగా లోబడివుండకపోవచ్చునని ఈ ప్రకటన పేర్కొన్నది.

డాలరు-స్టెర్లింగ్ రేటు 2.38:1 నిష్పత్తి కంటె తగ్గకుండా చూడగలమని వాగ్దానం చేయడం జరిగిందని, ఎప్పటికప్పటికి డాలరు-స్టెర్లింగ్ మారకం రేటు ప్రస్తుతం అమలులో వున్న 2.42:1 నిష్పత్తి మించిపోవడానికి అనుమతింపకపోవచ్చునని ఈ ప్రకటన వివరిస్తున్నది.

ఇండియా రూపాయితో ఇతర కరెన్సీల మారకం రేట్లను అంతర్జాతీయ ద్రవ్య నిధి నిర్ణయించిన పరిమితులలో పరిరక్షించడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది.

ఎస్తుతం అమలులో వున్న రేటు ప్రకారం ఒక రూపాయి 0.118489 గ్రాముల మేలిమి బంగారంతో సమానమని, ఇండియా రిజర్వు బ్యాంకి సక్రమమైన వర్తనలో అనుమతించిన వ్యక్తులు నుంచి విదేశీవు కరెన్సీలను కొనడానికి, లేదా అమ్మడానికి ఈ నిర్ణయం తోడ్పడగలదని అధికార ప్రకటన వివరిస్తున్నది.

ఈ ప్రకటన ప్రకారం అమెరికన్ డాలరుతో ఇండియా రూపాయి మారకం రేటులో మార్పు వుండబోదు. ప్రస్తుతం 1:7.50 నిష్పత్తిలో అమలులోవున్న డాలరు-రూపాయి మారకం రేటు కొనసాగుతుంది.

రూపాయి-స్టెర్లింగ్ మారకం రేటు లండన్ మార్కెట్‌లో డాలరు-స్టెర్లింగ్ రేటుపై ఆధారపడి, కొన్ని హెచ్చుతగ్గులకు లోనుఅవుతుంది. లండన్ మార్కెట్‌లో డాలరు-స్టెర్లింగ్ మారకం రేటు 2.38:1 నిష్పత్తికంటె తగ్గకుండా చూడడానికి హామీ ఇచ్చారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి పర్యవేక్షణలో వివిధ పక్షదేశాల మధ్య ఎట్టి ఒడుదుడుకులు లేకుండా అప్పుల, వాణిజ్య వ్యవహారాలు కొనసాగడానికి వీలుగా సుస్థిరమైన అంతర్జాతీయ ద్రవ్య విధానాన్ని రూపొందించవలసిన అవసరాన్ని ఇండియా ప్రభుత్వం వ్యక్తంచేసింది.

భారత ప్రభుత్వం తన హృదయపూర్వకమైనమద్దతునుఆర్థికమంత్రి శ్రీ వై.బి.చవాన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పీయరీపాల్ స్చిర్జర్‌కు వ్రాసిన సమాధానంలో తెలియజేశారు.

అంతర్జాతీయ ద్రవ్యమారకం విధానాలలో ఇటీవల వాటిల్లిన పరిణామాలపై సంస్థ అధిపతి ఇటీవల లేఖ వ్రాశారు.

"ద్రవ్య మారకంలో నిలకడలేని సందర్భాలు మొత్తంమీద పక్షదేశాలకు ప్రయోజనకరంగా లేవు" అన్న అభిప్రాయాన్ని శ్రీ చవాన్ తన ప్రత్యుత్తరంలో వ్యక్తం చేశారు.

"అవసరమైన మార్పులు తీసుకొని రావడానికి, సమస్యలన్నిటినీ గైకొనడానికి ద్రవ్య విధి సంస్థ మాత్రమే సముచితమైనది" అని భారత ఆర్థికమంత్రి పేర్కొన్నారు.

ప్రపంచ ద్రవ్య సందర్భాలను దెబ్బతీసిన ఇటీవలి పరిణామాలపట్ల స్విట్జర్లాండ్ తన లేఖలో ఆందోళన తెలియజేశారు.

ఆయన తన లేఖలో ఇలా పేర్కొన్నారు: "ప్రపంచ యుద్ధానంతరం మనం సాధించిన విజయాలు, చేసిన కృషిని మనం కొరగాకుండా చేయరాదు.

"ఇప్పుడు ఆ విజయాలన్నీ ఎందుకు

మిగతా 3 వ పేజీలో

బొలీవియా ప్రెసిడెంట్ టొరెజ్ పలాయనం

సైనిక విప్లవ సంఘంలో ప్రభుత్వాధికారి స్వాధీనం

లాపాజ్, ఆగస్టు 22 — బొలీవియా ప్రెసిడెంట్ జువానీజోస్ టొరెస్ పలాయితుడైన కారణంగా ప్రభుత్వాధికారాన్ని తాము స్వాధీనం చేసికొంటున్నట్లు నిన్న రాత్రి సైనిక విప్లవ సంఘం ప్రకటించింది.

తిరుగుబాటుకు అన్యస్థానమైన కొంటా క్రజ్ నగరంలో సైనిక విప్లవసంఘం ఏర్పాటైనది. ఈ తిరుగుబాటు ఫలితంగా ప్రెసిడెంట్ టొరెస్ పదవీచ్యుతుడైనారు.

ఈ విప్లవసంఘంలో సైనికాధికారులు జనరల్ జె. ఎస్. మెండెమాటో, కర్నల్స్ హూగోబంజేర్, అంద్రెస్ పెపిక్ లు వున్నారు.

ప్రెసిడెంట్ టొరెస్ లాపాజ్‌లోని "కలొరాడొ" సైనికదళం ఆశ్రయాన్ని పొందారు. ప్రెసిడెంట్‌పట్ల విధేయతతో వ్యవహరిస్తున్న సైనికదళంలో ఇదే అతిపెద్ది.

బంగ్లాదేశ్‌లో విస్తృత ప్రాంతం గెరిల్లాల స్వాధీనం

—బి. బి. సి. విలేకరి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

భారత సరిహద్దులకు సమీపంలోని విస్తృత ప్రదేశం గెరిల్లాల ఆధీనంలో వున్నదని బంగ్లాదేశ్ నుంచి కలకత్తా తిరిగి వచ్చిన బి. బి. సి. విలేకరి వెల్లడించారు.

గెరిల్లాల ఆధీనంలో వున్న ప్రాంతంలో పరిస్థితి మామూలుగా వున్నదని ఆ విలేకరి చెప్పినట్లు బి.బి.సి. రేడియో నేటి ఉదయం వార్తలలో చెప్పింది

ముక్తివాహిని దళాలు గత నాలుగురోజులలో బంగ్లాదేశ్ పశ్చిమ రంగంలోని ఖుల్నా జిల్లాలో విస్తృత ప్రాంతాలను విముక్తం చేసినవని ముక్తివాహిని సైనిక కార్యాలయందాడు ప్రకటించాడు

జవంత్‌పూర్, కాలిగంజ్, శ్యామ్‌నగర్, మౌబలా, ఈశ్వర్‌పూర్ ప్రాంతాలను విముక్తం చేశారు

అన్ని ప్రాంతాలలోను స్థానిక ప్రజలు ముక్తివాహినితో సహకరించారని పైవి కాదికారి ఒకరు చెప్పారు.

ఆగస్టు 20 వ తేదీన శ్యామ్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను వశపరచుకున్నారని, దాని కాదికారి ఒకరు చెప్పారు.

ఇన్‌ఛార్జి ఆఫీసర్ లొంగిపోయారని ఈయన చెప్పారు. ప్రజలు తై బంగ్లా జెండాలతో ముక్తివాహిని దళాలకు స్వాగతం చెప్పారని ఆయన వెల్లడించారు.

ఖుల్నా జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరిగిన సంఘటనలలో 50 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని, పదిమంది గాయపడ్డారని ఆయన చెప్పారు.

జెస్సోర్ జిల్లాలో జరిపిన దాడులలో గెరిల్లాలు 47 మంది పాకిస్తాన్ సైనికులను, అరుగురు రజాకార్లను చంపివేశారు.

పాకిస్తాన్ సైన్యంలో పశ్చిమ పంజాబ్ దళాలకు, బెలూచి దళాలకు మధ్య జరిగిన కొట్లాటలలో 75 మంది సైనికులు మృతిచెందారని, మరి 51 మందికి గాయాలు తగిలినవని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు పశ్చిమ జర్మనీ సహాయం నిలిపివేత

కలకత్తా, ఆగస్టు 22— పాకిస్తాన్‌లో సుస్థిర ప్రభుత్వం, సుస్థిర పరిస్థితి ఏర్పడేవరకు పాకిస్తాన్‌కు పశ్చిమ జర్మనీ చేసే ఆర్థిక సహాయం నిలిపివేసే వుంచుతారు.

బంగ్లాదేశ్‌లో సైనిక దర్యాప్తు ప్రారంభించిన వెంటనే నిలిపివేసిన సహాయాన్ని రాజకీయ పరిస్థితులు అనుకూలించిన తరువాత తిరిగి అందిస్తారని పశ్చిమ జర్మనీ ఎంబసీ అధికారి ఒకరు చెప్పారు.

ఈయన బంగ్లా శరణార్థుల శిబిరాలను సందర్శించారు.

శరణార్థుల శిబిరాలకు స్థలాలు

భువనేశ్వర్, ఆగస్టు 22 — శరణార్థుల శిబిరాలు నెలకొల్పడానికి ఒరిస్సా ప్రభుత్వం మూడు స్థలాలను సిద్ధం చేసింది.

కొరాపుట్, పుల్బాని జిల్లాలలో ఈ స్థలాలు వున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బకాయిలు పూర్తిగా వసూలు

బొంబాయి, ఆగస్టు 22— ఆంధ్రప్రదేశ్ సమేతంగా మొత్తం ఎనిమిదు రాష్ట్రాలు దాదాపు 115.15 కోట్ల రూపాయల మేరకు కోరిన ఋణాలు రెండురోజులలోనే పూర్తిగా వసూలైనాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12.75 కోట్ల రూపాయల ఋణాన్ని కోరగా 14.11 కోట్లు వసూలైనట్టు. అందులో ఋణాల మార్పిడి ద్వారా లభించిన సొమ్ము 8.56 కోట్ల వరకు వున్నట్టు రిజర్వు బ్యాంకి విడుదల చేసిన ప్రకటన తెల్పుతున్నది.

వ్యయం తగ్గించే విధానాలను రూపొందించాలని విశాఖ సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

విశాఖపట్టణం, ఆగస్టు 22—

యూనివర్శిటీలకు, పరిశ్రమలకు మధ్య సమన్వయం సాధించడానికి ఒక శాశ్వత సంస్థను నెలకొల్పాలని కేంద్ర ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం సూచించారు.

ఆంధ్ర యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజి అధ్యర్థాన "యూనివర్శిటీ, పరిశ్రమల సమన్వయం" అన్న అంశంపై నిర్వహించబడుతున్న గోష్ఠిని ఆయన ప్రారంభించారు. స్వతంత్రమైన సాంకేతిక విజ్ఞాన వృద్ధి సాధించడానికి ఇది ఒక్కటే సరైన మార్గమని ఆయన చెప్పారు.

సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానాన్ని ఇండియా, ఒకసారి కొనుక్కోవడమే కాదు, కొన్ని సంవత్సరాల తరువాత తిరిగి దాని కొనవలసిన పరిస్థితి పెరుగుతున్నదని, విశేషంగా ఇది అంతర్జాతీయ అవసరమైనఅంశమని మంత్రిచెప్పారు. ఇంత వరకు యూనివర్శిటీలకు, పరిశ్రమలకు మధ్య సమన్వయాన్ని సాధించేందుకు ఏ మార్గం శ్రద్ధ చూపలేదని ఆయన అంగీకరించారు. విదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడే విధానానికి స్వస్తిచెప్పాలని ఆయన పేర్కొన్నారు.

"ఈ విధానాన్ని మనం ఎంత త్వరగా వదిలిపెడితే మనకు అంత మేలు" అని ఆయన అన్నారు.

విద్యాభివృద్ధి కృషిలో అవమానపరిచే విధి గురించి ప్రస్తావించి, బొగ్గుకు సంబంధించిన ఇంజనీర్స్ చాలినంతమంది వున్నప్పటికి, నాన్ ఫెరస్‌లోహాలకు సంబంధించిన ఇంజనీర్లు సరైనవారు ఒక్కరు కూడా లేరని ఆయన అన్నారు.

పచ్చే సంవత్సరంనుంచి మెటలర్జికల్ కోర్సు ప్రారంభించడంద్వారా ఆంధ్రయూనివర్శిటీ చూపుతున్న చొరవకు ఆయన ప్రశంసించారు. విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనదృష్ట్యా అవసరమైన కృషిగురించివారికి తెలిసి దాన్ని చేపడడానికి ఆంధ్ర యూనివర్శిటీ ఒక కమిటీని నియమించడంపట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు.

అటువంటి ప్రాజెక్టులలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న మాటను ప్రస్తావించి, దీనికోసం అభ్యర్థుల అర్హత, అనుభవం కూడా దృష్టిలో పెంచుకోవాలని ఆయన అన్నారు. కొంతకాలంపాటు సీనియర్ ఇంజనీర్స్, ఇతర ఉక్కు ఫ్యాక్టరీల నుంచి వచ్చిన వారు వుండాలని ఆయన సూచించారు.

కాలేజి విద్యా కార్యకలాపాలలో భాగంగా సోవియెట్ యూనియన్‌లో ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్బంధ శిక్షణ ఇస్తారని ఇండియాలోకూడా ఆ పద్ధతిలో విద్యా విధానాన్ని తీర్చిదిద్దాలని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సూచన

తమ విజ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడేటట్లుచేయడం యూనివర్శిటీ అధికారుల బాధ్యత అని అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

గోష్ఠికి అధ్యక్షతవహిస్తూ పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ప్రస్తుతం అమలవుతున్న విధానాలలో మార్పు జరగాలని, మన ప్రకృతి సంపదకి ఆర్థిక వనరులకు, సమాజావసరాలకు సమన్వయం ఏర్పరచే పద్ధతిలో మన పారిశ్రామికాభివృద్ధి విధానం వుండాలని ఆయన అన్నారు.

ఉత్పత్తిశక్తి, సామర్థ్యం తగ్గకుండా పెట్టుబడి ఖర్చులను తగ్గించడానికి వీలుగా సాంకేతిక విజ్ఞానాన్ని జాగ్రత్తగా సరళం చేయాలని ఆయన కోరారు.

సాంకేతికంగా తక్కువ ఖర్చుతో కార్యక్రమాలను నిర్వహించాలిగినప్పుడే పారిశ్రామికీకరణ విధానాన్ని మన వనరులకు అనుగుణంగా రూపొందించుకొనగలమని ఆయన చెప్పారు.

పారిశ్రామికీకరణ వల్ల ప్రత్యక్షంగా కలిగే ఫలితాలు, పరోక్షంగా కలిగే ఫలితాలు కూడా ప్రజలందరికీ లభించేటట్టు చూడడం అవసరమని ఆయన అన్నారు.

అయితు వెల పెట్టుబడితో సార్థకమయే కనీసవ్యయంతోకూడిన టెక్నాలజీ రూపొందించడం అవసరమని ఆయన ఆకాంక్షించారు.

ఇజ్రాయెల్ కరెన్సీ మారకంరేటు తగ్గింపు

జెరూసలెం, ఆగస్టు 22— ఇజ్రాయెల్ మంత్రివర్గం నిన్న రాత్రి నాలు గంటలపాటు అకస్మికమైన సమావేశం జరిపి, తమ లిరా కరెన్సీ మారకం రేటును 20 శాతంవరకు తగ్గించడానికి నిశ్చయించినట్టు అధికారపూర్వకంగా ప్రకటించింది.

ఇప్పటివరకు 3.50 లిరాలు ఒక డాలరితో సమానంగా వున్నాయి. వాటి మారకం రేటును 20 శాతం వరకు తగ్గించిన కారణంగా 4.20 లిరాలు ఒక డాలరితో సమానం అవుతాయి.

అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ ద్రవ్య సంబంధమైన చర్యలు తీసికొన్న తర్వాత తమ కరెన్సీ మారకం రేటును తగ్గించిన మొదటి దేశం ఇజ్రాయెల్.

ఇజ్రాయెల్ నిర్ణయం వివరాలు

ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి శ్రీ పినాస్ సాపిర్ మంత్రివర్గ సమావేశం తర్వాత రేడియో ప్రసంగంచేస్తూ అమెరికన్ డాలరుతో తమ కరెన్సీమారకంరేటును 3.50నుంచి 4.20 వరకు పెంచడానికి నిశ్చయించినట్టు వెల్లడించారు.

ఇజ్రాయెల్ పౌండుకు, ఇతర కరెన్సీలకు మధ్య మారకం రేటులో ఎప్పటికప్పుడు సర్దుబాట్లు చేయగలమని ఆయన తెలియజేశారు.

ఇజ్రాయెల్‌లో నేడు ఆదివారం అన్ని బ్యాంకులు మూసివేశారు. మామూలుగా ఆదివారం ఇజ్రాయెల్ బ్యాంకులు పని చేస్తాయి. రేపు బ్యాంకులు తెరిగి ప్రారంభించినప్పుడు కొత్తరేట్లప్రకారం విదేశద్రవ్య మారకం జరుగుతుంది

దుర్భిక్షం నివారణకు తెలంగాణాకు స్పెషల్ గ్రాంట్

కేంద్రానికి ప్రజాసమితి కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 22—

దుర్భిక్ష పరిస్థితులలో ప్రజల ఇబ్బందులను తొలగించడానికి గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేక గ్రాంటును మంజూరుచేయాలని ప్రజాసమితి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నిన్న ఇక్కడ సమావేశమైన తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం దుర్భిక్ష పరిస్థితులు గురించి పరిశీలించి, ఒక తీర్మానాన్ని ఆమోదించింది. సమస్య తీవ్రతపట్ల ఆందోళన వెలిబుచ్చింది.

తెలంగాణా ప్రాంతంలో ఏర్పడిన ఆహారం, నీటిగ్రాసం కొరత, గ్రామీణ ప్రాంతాలలో తాండవించిన నిరుద్యోగ సమస్య ఇటీవలి కాలంలో కనివిని ఎరుగనట్టిదని తీర్మానంలో పేర్కొన్నారు.

వెనువెంటనే పెద్ద ఎత్తున సహాయక చర్యలు గైకొనకపోతే, తీవ్రమైన విపత్కర పరిస్థితులకు దారితీయగలదని, ప్రాణనష్టం, పశునష్టం సంభవించవచ్చునని కార్యవర్గం హెచ్చరించింది.

కొత్తగూడెంలో అప్పుడే ఇరువురు ఆకలివల్ల మరణించారన్న వార్తలు వచ్చాయని తీర్మానంలో వివరించారు.

బియ్యం కిలో 3.5 పైసలకు, దొన్నులు సబ్సిడీరేటుకు ఇవ్వాలని తీర్మానంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పనులుచూపించాలని సూచించారు.

భూమి శిస్తు, ఋణాల వసూలును వాయిదావేయాలని కోరారు.

ఖరీఫ్ పంటలు దుర్భిక్ష పరిస్థితులవల్ల పూర్తిగా దెబ్బతినడంతో రాబి పంటలకు ప్రభుత్వం విత్తనాలను సమకూర్చి చేయాలని అభ్యర్థించారు.

పోలీస్ లాఠీచార్జి ఖండన

వరంగల్ కరీంనగర్ పట్టణాలలో పోలీసులు తెలంగాణా ప్రజాసమితి కార్యకర్తలపై జరిపిన లాఠీచార్జిని ఖండించారు. పార్లమెంటు సభ్యులను లెజిస్లేటర్స్‌ను పోలీసులు లాఠీలతో దాడారని తీర్మానంలో ఆరోపించారు.

ముఖ్యమంత్రి రెడ్డిగారి పద్ధతిలో ఉపన్యసించారని, ప్రవర్తించారని, పోలీసులు అమానుషంగా కిరాతకంగా ప్రవర్తించారని విమర్శించారు. ప్రజలలో అసహనాన్ని రెడ్డిగారి వైఖరి ఈ చర్యలు రేకెత్తించాయని హెచ్చరించింది.

ఇటీవల జరిగిన ఇందో-సోవియెట్ ఒప్పందంవల్ల తీర్మానంలో హర్షం వెలి

(మిగతా 3 వ పేజీలో)

కృష్ణగిరి ఉపఎన్నిక

మందకొడిగా పోలింగ్

హోసూరు, ఆగస్టు 22— తమిళనాడులోని కృష్ణగిరి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ఉప ఎన్నిక సందర్భంలో నేడు పోలింగ్ జరిగినది.

ఈ ఉప ఎన్నికలో కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యానికి, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఓ. ఎ. పరమడేశికన్‌కు మధ్య ముఖాముఖీపోటీ జరిగింది.

పోలింగ్ మందకొడిగా ప్రారంభమై మధ్యాహ్నానికి పది శాతం ఓటర్లు మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు. గ్రామ ప్రాంతాలలో ఉదయం 10 గంటలలోగా ఓటువేసిన వారు నూటికి అయిదుగురు కూడా లేరు.

తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. రంగస్వామి ఒక్కొక్క కేంద్రానికి రెండు లక్షల పెట్టుబడితో రానున్న రెండేళ్ళలో మొత్తం దేశంలో అయిదు వందల వ్యవసాయ పరిశోధన మరమ్మతుల కేంద్రాలను ప్రారంభించవలసినట్టు తెలియజేశారు.



పనామా రంగు పక్షినియా పొగాకుల ఎంతో తేలిక, మెరుపు గలవి! వాటి రుచి, సువాసన పెంపొందించేందుకు పనామాలో పొందికగా అవి దట్టంగ బడినవి. దేశమంతటా వివక్షదాపంతు లైన పొగత్రాగు లక్షలాది ప్రజలు పీదిలోనే ఆనందడోలలలో తేలిపోతున్నారు.

ఎంతో మంచిది ఆనందానికి...
ఎంతో మంచిది ఇతరులకు ఇచ్చేందుకు!

25 సంవత్సరాలు లక్షలాదికి పొగత్రాగుడు ఆనందం!

పనామా
ఒక మంచి సిగరెట్టు

GOLDEN TOBACCO COMPANY LTD
గోల్డెన్ టొబాకో కంపెనీ లి., బొంబాయి-56
భారత దేశమందు ఇట్టిపరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P)-70(-TEL)

1971 ఆగస్టు 23 సోమవారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర భాద్రపద శుద్ధ విదియ
విదియ: ఉ॥ 8_26 ఉత్తర రె॥ 4_53
వర్జ్యం ఉ॥ 10_03 నుంచి 11_51 వరకు

1971 ఆగస్టు 24 మంగళవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర భాద్రపద శుద్ధ తదియ
తదియ: ఉ॥ 10_50 హస్త: పూర్తి
వర్జ్యం: పు॥ 2_21 నుంచి 4_09 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

సోమశిల ప్రాజెక్టు

రాష్ట్రంలో మెట్టప్రాంతం అధికంగా వున్న జిల్లాలలో నెల్లూరు ఒకటి డెల్టా తాలూకాలను మినహాయిస్తే మిగిలిన ప్రాంతమంతా మెట్ట వ్యవసాయమే అదైనా వర్షాలు బాగా కురిసి చెరువులు, బావులు నిండితేనే. లేకపోతే అదీ లేదు.

వర్షాలు కురవడంకంటె కురవకపోవడమే ఎక్కువ అందువల్ల నెల్లూరు జిల్లా మెట్ట తాలూకాలు ఇంచుమించు ప్రతి సంవత్సరం దుర్భిక్షానికి లోనౌతూ వుంటాయి

నెల్లూరు జిల్లాకు వున్న ఒకే ఒక నది పెన్న. అదైనా పెద్ద నది కాదు. చిన్న నది. కాని. దాని జలాలనైనా సద్వినియోగం చేసుకుంటే మెట్ట తాలూకాల దుర్భిక్ష బాధను చాలవరకు నివృత్తి చేయవచ్చు

ఇందుకోసం నాన్‌డెల్టా ప్రాంతం రైతులు చిరకాలంగా ఆందోళన చేస్తున్నారు. పెన్నా నదిపై సోమశిల వద్ద తగినంత యెత్తున డామ్ నిర్మించాలని వారు కోరుతున్నారు ఈ విషయమై ఎన్నో తీర్మానాలు చేశారు. మహజర్లు పెట్టుకున్నారు. రాయబారాలు వెళ్ళారు పరిశీలనలు మొదలైన తతంగం కూడా జరిగింది. కాని, పర్యవసానం పూజ్యం.

ఇటీవల కొంతకాలంగా సోమశిల ప్రాజెక్టును తప్పక నిర్మించగలమని ప్రభుత్వం వాగ్దానాలు చేస్తున్నది. దాన్ని చతుర్థ ప్రణాళికలో చేర్చడం జరిగిందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రభుత్వానికి ధనాభావం ఎప్పుడూ వుండేదే కనుక, రైతులు ముందుగా అభివృద్ధి పన్ను చెల్లిస్తే ప్రాజెక్టును ప్రారంభించవచ్చునని సూచన జరిగింది. చివరికి, క్రిందటి జూన్‌లో రైతులు అభివృద్ధి పన్ను చెల్లించవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు కూడా వచ్చింది.

ఇంతవరకు వచ్చిన తర్వాత సోమశిల ప్రాజెక్టు రాకుండా పోయే అవకాశం లేదు ఇది సంతోషించవలసిన విషయమే. కాని, ప్రభుత్వం సంకల్పించినట్టిది ఏ సోమశిల ప్రాజెక్టును? ప్రజలు కోరుతున్న సమగ్రమైన ప్రాజెక్టునా? లేక పరిమిత ప్రయోజనం గల చిన్న ప్రాజెక్టునా? ఇదే స్పష్టం కావడం లేదు.

పెన్నానది డెల్టా కింద సుమారు రెండు లక్షల ఎకరాలు ఇప్పుడు సాగు అవుతున్నది. అంటే నెల్లూరు, కోవూరు తాలూకాలకు మాత్రమే ప్రయోజనం కలుగుతున్నది. ఇప్పుడు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులో కూడా ఈ రెండు తాలూకాల ప్రస్తావన మాత్రమే వున్నది. దీని అర్థం ఎమిటి?

ప్రభుత్వం సంకల్పించిన సోమశిల ప్రాజెక్టు నెల్లూరు, కోవూరు తాలూకాలలోని ఆయకట్టును "స్టెబిలైజ్" చేయడానికి మాత్రమే ఉద్దేశించినట్టిదనే కాదా? నాన్‌డెల్టా ప్రాంతాల రైతులు ప్రభుత్వపు ఉత్తర్వును ఈవిధంగానే అర్థం చేసుకుని కలవరపడుతున్నారు. తాము చిరకాలంగా కలలుకన్న, ఆందోళన చేసిన ప్రాజెక్టు ఒకటీ, తీరా ప్రభుత్వం సంకల్పించినది మరొకటీ అని వారు తీవ్రంగా కలవరపడుతున్నారు. సమగ్రమైన సోమశిల ప్రాజెక్టుపై తాము పెట్టుకొన్న ఆశలు అడియాసలు కానున్నవని వారు భీతిల్లుతున్నారు.

డెల్టా తాలూకాల ఆయకట్టును సుస్థిరపరచడం అవసరమే, అభిలషణీయమే. అందుకోసం ప్రాజెక్టును నిర్మించవచ్చు కాని, అదేసమయంలో నాన్‌డెల్టా తాలూకాలకు కూడా ప్రయోజనం కలిగేవిధంగా ప్రాజెక్టును నిర్మించడం సముచితం కాదా?

సోమశిలవద్ద 133 అడుగుల ఎత్తుకు తగ్గకుండా డామ్ నిర్మించాలని, ఉత్తర, దక్షిణాలుగా రెండు కాల్వలను త్రవ్వాలని ప్రజలు కోరుతున్నారు ఇందువల్ల అటు ఆత్మకూరు, కావలి—ఇటు గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి, రాపూరు—మొత్తం ఆరు తాలూకాలలో లక్షలాది ఎకరాల భూమికి నేద్యపునీరు లభిస్తుంది.

ఇంత పెద్ద ప్రాజెక్టుకు తగినంత నీరు పెన్నలోలేదని ఒక అభ్యంతరం. కాని, ఇది నిజం కాదు వర్షఋతువులో కురిసిన వాననీరు ఎంతో వృథా పోతున్నది. తగినంత యెత్తున డామ్ నిర్మిస్తే దాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. డామ్ ఎత్తు పెంచితే కొన్ని గ్రామాలు మునిగిపోగలవని మరొక అభ్యంతరం కాని, కొన్ని వందల గ్రామాలకు ఇరిగేషన్ సదుపాయం చేకూరనున్నప్పుడు ఏవో కొన్ని గ్రామాల ముంపుకు అంత బాధాకరం కాబోదు. ఒక్క గ్రామం కూడా ముంపుకులోను కాకూడదని షరతు పెడితే దేశంలో ఇన్ని ప్రాజెక్టులు నిర్మించడం సాధ్యమయ్యేదేనా?

ధనాభావ మన్నది అన్నిటిలోకి పెద్ద అభ్యంతరం. అయితే, డెల్టా రైతులవలె అభివృద్ధి పన్నును నాన్ డెల్టా రైతులు కూడా ముందుగా చెల్లించగలరని ఆ ప్రాంతాల నాయకులు తెలుపుతున్నారు ఇందుకు నిబంధనలు అడ్డువస్తే వాటిని సవరించడం ప్రభుత్వం చేతిలోని పనికాదా అని వారు ప్రశ్నిస్తున్నారు

అందువల్ల సమగ్రమైన రూపంలో సోమశిల ప్రాజెక్టుకు ప్రభుత్వం అంగీకరించకపోవడానికి తగుకారణం కనబడడం లేదు సోమశిల వద్ద ఎలాగూ ఒక ప్రాజెక్టును నిర్మించదలచుకున్నప్పుడు దాన్ని సమగ్రంగా, విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, మెట్ట తాలూకాల ప్రజలకు శాశ్వత జలాధారం సమకూరే విధంగా నిర్మించడమే మంచిది కాదా? ప్రభుత్వం త్వరలో ఈమేరకు నిర్ణయం చేసి నెల్లూరు జిల్లా ప్రజల చిరకాల వాంఛితాన్ని ఈడేర్చగలదని ఆశిస్తున్నాము.

75 పైసలకు కిలో బియ్యం

అమ్మించాలని ప్రభుత్వానికి స్వతంత్రపార్టీ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 22— రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గ సమావేశం ఈ నెల 16 న ఇక్కడ రంగాభవన్‌లో శ్రీ గొతు లక్ష్మన్న (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి హాజరైనవారిలో శ్రీసుందర సత్యనారాయణశాస్త్రి, డి.ఎన్‌రెడ్డి శ్రీయుతులు బి. రత్నప్రభావతి ఎస్. వీరాచారి. హెచ్ ఆర్. కాయోజిరావు. డి. నరసింహం. ఎ. ఈశ్వర రెడ్డి. ఎస్. బి వంతులు కె బుచ్చయ్య. పై.వెంకట్రావు. ఎం. వీహెచ్. నాగయ్య. వి. రాజగోపాల్ నాయుడు. కె. వెంకయ్య. వి. భూపతి రాయుడు. జి. నాగేశ్వరరావు. ఎల్. నరసింహారావు బి. వి. రెడ్డి హాజరయ్యారు.

రాష్ట్ర స్వతంత్ర పార్టీకి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొనడానికి ఈ నెల 29 న రాష్ట్ర పార్టీ సమావేశం విజయవాడలో జరపడానికి సమావేశసభ్యులు నిశ్చయించారు.

పార్టీ కార్యవర్గం సభ్యులు తిరిగి రాత్రి సమావేశమై రాష్ట్రంలోని అనావృష్టి పరిస్థితులను గురించి చర్చించారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను చౌకదుకాణాలను ఏర్పాటు చేయాలని. వాటిద్వారా 75 పైసలకు కిలోవంతున బియ్యం అమ్మించాలని, మిగతా ఆహార పదార్థాలను చౌక ధరలకు అమ్మే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం ఒక తీర్మానం చేసింది. సమగ్రమైన సరఫరాకు సమగ్రమైన బ్యాంకులను ఏర్పాటుచేయాలని కరవు పనులు వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరింది.

కిస్తీలు, రుణాలు, బకాయిల వసూళ్ళను నిలుపుదల చేయాలని, రైతులకు తక్కావీ రుణాలను, ఇతర రుణాలను మంజూరు చేయాలని సూచించింది.

రామపాదసాగర్ ప్రాజెక్టును నిర్మించాలని, నాగార్జునసాగర్ రెండవ దశ కార్యక్రమాన్ని, సోమశిల ప్రాజెక్టును, పులివెందుల ప్రాజెక్టును నిర్మించాలని, నిర్మాణ దశలో వున్న అన్ని ప్రాజెక్టుల నిర్మాణాలు త్వరలో పూర్తి అయ్యేటట్టు చూడాలని, పశువులు, పంటల భీమా పథకాలను ప్రవేశపెట్టాలని స్వతంత్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఆంధ్ర రాజకీయ రంగంపై "ఆంధ్రకేసరి" ప్రభావం

[నేడు "ఆంధ్రకేసరి" ప్రకాశం గారి 99 వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన జీవిత విశేషాలను వివరించే ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము.]

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంగారు 1872 ఆగస్టు 23 వ తేదీన ఒంగోలు జిల్లా ఒంగోలు తాలూకాలోని కనుపర్తిలో జన్మించారు. ఆయన తల్లిడ్రి శ్రీ టంగుటూరి గోపాలకృష్ణయ్యగారు గ్రామాధికారి. 1884 లో గోపాలకృష్ణయ్యగారు మరణించగా, ఏలల పోషణభారం తల్లిపై పడింది. ప్రకాశంగారు వల్లూరు, నాయుడుపేట, ఒంగోలు, రాజమండ్రిలలో విద్యాభ్యాసం చేశారు. చిన్నప్పుడు ఆయన తెలివైన విద్యార్థి. తనకు ఉజ్వల భవిష్యత్తు కలదని నిరూపించుకున్నారు.

విద్యాభ్యాసం అనంతరం ఆయన సెకండ్ గ్రేడ్ పీడరుగా మొదట ఒంగోలులోను. తరువాత రాజమండ్రిలోను ప్రాక్టీసు సాగించారు. తన 29 వ ఏట ఆయన రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ పదవిని అలంకరించి, ఆ సంస్థ వ్యవహారాలను కడుసమర్థతతో నిర్వహించారు.

1904 లో ఆయన బ్రిటన్ వెళ్ళి బారిస్టర్ పట్టాను స్వీకరించి, మద్రాసులో న్యాయవాదిగా ప్రాక్టీసు పెట్టారు. అచిరకాలంలోనే ఆయన మద్రాసు న్యాయవాదులలో మంచిపేరు, ప్రఖ్యాతులు, ధనం సంపాదించారు. అయినా ఆయన వాటిలోనే మునిగిపోలేదు. విదేశ పరిపాలనలో తన దేశీయులు పడుతున్న కష్టాలను చూచి సహించలేక ఆయన స్వాతంత్ర్యోద్యమంలో దుమికారు. గాంధీజీ పిలుపు విని, పీపుల్ ప్రాక్సీకుకు స్వస్తిచెప్పిన మొదటి వారిలో ఆయన ఒకరు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ముఖ్యమంత్రి)

ఆంధ్రకేసరి

1921 లో ఆయన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులై, ఆ పదవిలో పదిమూడు సంవత్సరాలు వున్నారు 1928 మద్రాసులో సైమన్ కమిషన్‌ను ఎదుర్కొనేటప్పుడు ఆయన తనకు గురిపెట్టబడిన బ్రిటిష్ సైనికుని తుపాకిని చూసి సింహంవలె గర్జించారు.

స్వరాజ్య పత్రిక

ప్రకాశంగారి దీక్షత్వం, పత్రికా రచనవల్ల ఆయనకుగల అపారశక్తి ఆయన చేత "స్వరాజ్య" పత్రికను స్థాపించజేశాయి.

ఆ పత్రికలో పనిచేసిన పత్రికా రచయితలందరు ఆ తరువాత దేశంలో ప్రఖ్యాత పత్రికా సంపాదకులుగా గణుతి కెక్కారు. 1921 అక్టోబరు 26వ తేదీన మొదటి సంచిక వెలువడిన ఆ పత్రిక ఆదినాళలో సంచి సర్క్యులేషన్ సంపాదించి పన్నెండు సంవత్సరాలపాటు దక్షిణ భారత రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర వహించింది. ఆ పత్రిక సాధించిన విజయాలు, పడిన చిక్కులు మన స్వాతంత్ర్యోద్యమ చరిత్రలోను, జర్నలిజం చరిత్రలోను కూడా చిరస్థాయిగా నిలిచిపోగలవు

రెవిన్యూ మంత్రి

1937లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినప్పుడు శ్రీ ప్రకాశంగారు రాజాజీ మంత్రివర్గంలో రెవిన్యూ



మంత్రి పదవిని స్వీకరించారు ఆ తర్వాత ఆయన జమీందారీ రద్దు కమిటీకి నాయకత్వం వహించి, విస్తృతమైన వివేచిక సమర్పించారు. దున్నేవాడే భూమికి యజమాని అని, మధ్యవర్తులను తొలగించాలని ఆయన తన వివేచికలో సూచించారు. ఈవివేచిక వెంటనే అమలులోకి రాకపోయినా, ఆ తరువాత జమీందారీ రద్దు సమస్య వచ్చినప్పుడు అప్పటి పరిపాలకులు ఈ వివేచికనే ఆధారంగా తీసుకున్నారు.

మద్రాసు ముఖ్యమంత్రి పదవి

1946 ఏప్రిల్ 30 వ తేదీన మద్రాసు ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన శ్రీ ప్రకాశంగారు అనేక సంస్కరణలు కార్యక్రమాలు తెచ్చారు. వీటిలో ముఖ్యమైనవి పిక్కా అభివృద్ధి పథకాలు, ఇవే తరువాత కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలకు దారితీశాయి.

ముఖ్యమంత్రి పదవిని వదిలిపెట్టిన తరువాత ఆయన జీవితంలో ఎన్నో మార్పులు వచ్చాయి. అయినా, ప్రజలలో ఆయనపట్ల గల ప్రేమాభిమానాలు, భక్తిగౌరవాలు సన్నగిల్లలేదు. ఆయన వీరోచితకృత్యాలు, దేశంకోసం ఆయన చేసిన త్యాగాలు ప్రజాహృదయాలలో ఆయనకు అలాంటి స్థానాన్ని కల్పించాయి. ఆయన జీవించి వుండగానే ఆయన అద్భుత కృత్యాలను కథలుగా చెప్పుకునేవారు

1953 డిసెంబరు 15 వ తేదీన శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేయడంతో ఆంధ్ర రాష్ట్రోద్యమానికి కొత్త జీవం వచ్చింది. 1953 అక్టోబర్ 1 వ తేదీన ఆంధ్ర రాష్ట్రానికి శ్రీ ప్రకాశంగారు తొలి ముఖ్యమంత్రి కావడం అత్యంత సముచితంగా వుంది. అంతకుపూర్వమే ఆయన కాంగ్రెసును వదిలిపెట్టి, ప్రజాపార్టీని స్థాపించారు.

ప్రకాశం మంత్రివర్గం సాధించిన కార్యక్రమాలివి:

సింహంవంటి శ్రీ ప్రకాశంగారు ముఖ్యమంత్రిగా వుండడంవల్ల ఆయన పరిపాలనలో అనేక సత్కార్యాలు స్వల్పకాలంలోనే జరిగాయి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఆయన హయాంలోనే రూపురేఖలు దిద్దబడ్డాయి. కృష్ణామ్యారేజీ ఏర్పాటు అయింది. కొత్త రాష్ట్రానికి కొత్త హైకోర్టు ఏర్పడింది. తిరుపతిలో కొత్త యూనివర్శిటీ నెలకొన్నది. ఆయన పదిమూడు నెలల పరిపాలనలో ఎన్నో చరిత్రాత్మకమైన నిర్ణయాలు జరిగాయి. 1954 లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆయన రెండువేలమంది ఖైదీలను విడుదల చేసి చరిత్రను సృష్టించారు ఇది ప్రభుత్వమంత్రాంగానికే దిగ్భ్రాంతి కలిగించింది. ఇది నేరశాస్త్ర చరిత్రలోనే ఒకఅపూర్వ ప్రయోగమని సాంఘికశాస్త్రవేత్తలు ఇప్పటికీ భావిస్తున్నారు. విడుదలైన ఖైదీలు నేరాలకు దిగకుండా సుఖ, ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారు.

తాను చిరకాలంగా కలలుకన్న ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం కొన్ని నెలలకు 1957 మే 20వ తేదీన ఆయన హైదరాబాద్‌లో కాలధర్మంచెందారు ఆయన జీవితం, ఆయన సాహసిక చర్యలు ఆనాటి పరిస్థితులకు దర్పణంవంటివి.

"ఆయన ధైర్యసాహసాలు స్వామి శ్రద్ధానందతో పోల్చదగినవి. ప్రమాదమంటే భయంలేక, దానిలో ఉరకడంలో ఆయన సాహసం నేతాజీ సుభాస్‌చంద్రబోస్‌తో పోల్చదగింది ఆయన మనోస్వతంత్రమైన వ్యక్తిత్వం ఆయనకు పెట్టనికోట. ఆయన హృదయం కేసరి హృదయంవంటిది. ఆయన ఆంధ్రరాష్ట్రానికి ప్రథమ ముఖ్యమంత్రి కావడం అనివార్యం. నాలుగు దశాబ్దాలపాటు ఈ ప్రాంతంపై ఆయన చూపిన ప్రభావం అపారమైనది. ఆయన ఆంధ్ర చరిత్రలో నీడుగా కలకాలం స్మరించబడతాడు."

రాజ్యాంగం సవరణకు మద్దతుగా ప్రచారం

విశాఖలో కొత్త కాంగ్రెస్ కార్యకర్తలకు కేంద్రమంత్రి సూచన

విశాఖపట్నం, ఆగస్టు 22 — ఇటీవల చేసిన రాజ్యాంగ సవరణలకు వ్యతిరేకంగా గుత్తాధిపత్యంగల పత్రికలు ప్రచారానికి పోటీగా ప్రచారం నిర్వహించాలని కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం అధికార కాంగ్రెసు కార్యకర్తలకు సూచించారు.

పత్రికలలో వ్యాఖ్యానించినట్టుగా ప్రభుత్వం పరిహారం చెల్లించకుండా ఆస్తులను స్వాధీనం చేసుకొనబోవడం లేదని ఆయన అధికార కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో చెప్పారు.

కోర్టులో కొన్నిసార్లు పొరపాటు తీర్పులు చెప్పడంవల్ల సామాన్యునికి హాని జరుగుతున్నదని, అందువల్ల అన్యాయాన్ని పరిచేసే హక్కు పార్లమెంటుకు వుండాలని ఆయన అన్నారు.

అంతకుముందు సమావేశానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను, అతివాద దుస్సాహసిక శక్తులను ఎదిరించి పోరాడవలసిన బాధ్యతలను గురించి కార్యకర్తలకు గుర్తుచేశారు.

ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమ

1970-71 సంవత్సరంలో 186 లక్షల మేరకు లాభాలు

బెంగుళూరు, ఆగస్టు 22 — ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమలు 1970-71లో 186 లక్షల మేరకు లాభాలను పొందాయి. నిరుడు లభించిన లాభాల మొత్తం 150 లక్షల రూపాయలు.

డైరెక్టర్ బోర్డు విన్న ఇక్కడి సమావేశమై, క్రిందటి సంవత్సరం పది శాతం ఇవ్వగా, ఈ ఏడాది పన్నెండున్నర శాతం డివిడెండ్ మంజూరు చేయాలని సిఫారసు చేసింది.

క్రిందటి సంవత్సరం కంపెనీ మొత్తం వ్యాపారంలో ఇరవై శాతం పెరుగుదల వుంది. 1969-70లో 21.4 కోట్ల వ్యాపారం జరగగా ఈ ఏడాదిలో అది 25.9 కోట్లకు పెరిగింది.

1971-72 సంవత్సరంలో 30కోట్ల రూపాయల పైగా విలువగల ఉత్పత్తిని సాధించాలని కంపెనీ నిశ్చయించింది.

రాష్ట్రస్థాయిలో ప్లానింగ్ కమిషన్‌ల ఏర్పాటు

తమిళనాడు నిర్ణయంపట్ల కేంద్రమంత్రి హర్షం

క్రమంగా జిల్లా ప్రాతిపదికపై ప్రణాళికా కేంద్రాలను ప్రారంభించడం అవసరమని శ్రీ మోహన్ ధారియా సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 22 —

పునర్నిర్మించిన ప్లానింగ్ కమిషన్ ప్రణాళికలను సమర్థంగా రూపొందించి, అమలుపరచడానికి తగిన సంస్థ కాగలిగిందన్న అభిప్రాయాన్ని ప్రణాళిక శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియా నేడు వ్యక్తంచేశారు

శ్రీ ధారియా యు.ఎన్.ఐ. విలేకరితో జరిపిన ఇంటర్వ్యూలో వివిధ ప్రణాళికాంశాలను గురించి కూలంకషంగా చర్చించారు.

ప్రణాళికను రూపొందించడానికి, అమలు పరచడానికి, పర్యవేక్షణజరపడానికి సంబంధించిన కార్యక్రమాల నిర్వహణలో తగు విధుల గురించి పునఃపరిశీలన జరపడానికి కొత్త కమిషన్ పెక్కు సమావేశాలు జరిపినట్లు మంత్రి వెల్లడించారు.

రాష్ట్రాలకు, కేంద్ర మంత్రిత్వ శాఖలకు మధ్య సమన్వయసాధన సంఘంగా రూపొందడానికి ప్లానింగ్ కమిషన్ తగు చర్యలు తీసికొన్నట్లు ఆయన చెప్పారు.

ప్రణాళికను సమర్థంగా నిర్వహించడానికి ప్లానింగ్ కమిషన్ వంటి జాతీయ సంస్థ ఒక్కటే చాలదని, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రణాళికా సంస్థలు అవసరమని, రాష్ట్రస్థాయిలో ప్లానింగ్ కేంద్రాలు, ఉప సంఘాలు లేదా ప్లానింగ్ బోర్డులు ఏర్పాటుచేస్తున్నప్పటికి, వాటికి నిపుణుల తోడ్పాటు తగినంతగా లభించడం లేదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయిన ప్లానింగ్ కమిషన్‌ను ఏర్పాటుచేయడానికి తమిళనాడు ప్రభుత్వం తీసికొన్న నిర్ణయాన్ని మంత్రి శాఘించారు

ప్రజల బహుముఖ సమస్యలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించడానికి రాష్ట్రాలలో సమర్థమైన ప్రణాళికా యంత్రాంగాన్ని నెలకొల్పడం అవసరమని కమిషన్ అభిప్రాయపడినట్లు శ్రీ ధారియా వెల్లడించారు.

ప్రణాళికా విధానం జిల్లాస్థాయినుంచి ప్రారంభంకావాలని ఆయన సూచించారు అందుచేత జిల్లా ప్రాతిపదికపై ప్రణాళికా కేంద్రాలను క్రమంగా ఏర్పాటుచేయాలని ఆయన వివరించారు.

ప్రజా ప్రణాళిక

ప్రణాళిక "ప్రజా ప్రణాళిక" కావాలని, ప్రజాబాహుళ్యం ఉత్సాహోద్వేగాలతోపాల్గొనజంలో. ప్రజాస్వామ్యంలో విశ్వాసంకలిగి వున్నవారందరికీ కూడా ఇది ఒక సవాలు అని ఆయన శుద్ధాటించారు.

ప్రణాళికలో ముఖ్యమైనలోపం

స్వాతంత్ర్య సిద్ధి తర్వాత అలక్ష్యం చేసిన మరొక రంగం కందని. మొత్తం జాతీయ ప్రణాళికలో శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించడానికి అవకాశం కల్పించకపోవడం జరిగిందని. శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించడానికి వీలుగా జాతీయ ప్రణాళికలో తగు అవకాశాలు కల్పించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన విశదంచేశారు.

చతుర్థ ప్రణాళిక (1969-74) గురించి సమీక్ష జరపగా, వివిధ లక్ష్యాలను సాధించడంలో కొన్ని లోపాలు వున్నట్టు తేలిందని. అక్టోబర్ నాటికి పరిశీలన పూర్తికాగలదని ఆయన చెప్పారు.

దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి విద్యావంతులకు మాత్రమే కాక, నిరక్షరాస్యులైన వారికికూడా పనిపాట్లు కల్పించడానికి పాలకవర్గం చేసిన వాగ్దానాల దృష్ట్యా ప్రణాళిక కార్యక్రమాలను పునఃపరిశీలన జరపవలసి వుంటుందని ఆయన చెప్పారు.

పారిశ్రామిక రంగంలో ఇప్పటి వనరులను పూర్తిగా వినియోగించడంద్వారా, ప్రభుత్వ రంగం పరిశ్రమల నిర్వహణను మరింత పటిష్టం చేయడంద్వారా లక్ష్యాన్ని సాధించడానికి కృషిచేస్తున్నట్లు ఆయన వివరించారు.

కోజికోడ్, ఆగస్టు 22 — కాలికట్ విశ్వవిద్యాలయం సిండికేట్ స్నాతకోత్సవాలు జరిపే పద్ధతిని రద్దుచేయడానికి నిశ్చయించింది.

చేనేత వస్త్రాల నిల్వల విడుదలకు ఋణ సహాయం

ప్రభుత్వాన్ని అర్థిస్తూ చేనేత సహకార సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 22- ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీ పి. శ్రీరాములు, చేనేత పనివారిపై పేరుకొంటున్న చేనేత వస్త్రాల నిల్వలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఋణసహాయం చేయాలని అభ్యర్థించారు.

పత్రికల వారితో ప్రసంగిస్తూ శ్రీ శ్రీరాములు అలా నిల్వపుండిపోయిన వస్త్రాల విలువ సుమారు ఒక కోటి యాభయి లక్షల రూపాయలు వుంటుందని వాటిని కొనడానికి నిధులు లేనందువల్ల ప్రభుత్వం వడీలేకుండా ఋణం మంజూరు చేయాలని చెప్పారు.

అందులో ప్రస్తుత దుర్భిక్ష పరిస్థితులలో ఋణ సహాయంచేసి దెబ్బతిని వున్న చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

పత్రికా ప్రతినిధుల సమావేశానికి హాజరైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 1953లో జరిగిన చేనేత పనివారల సామూహిక ప్రదర్శనను అప్పటి ముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణారావు వెంటనే 10 లక్షల రూపాయలు మంజూరుచేసి కార్మికులను ఆదుకున్న సంగతి వివరించారు.

హైదరాబాద్ చేనేత సహకార సంఘం దేశంలో వున్న మిగతా చేనేత సంఘాలకన్నా అమ్మకాల విషయంలో ముందడుగు వేస్తున్నదని శ్రీ శ్రీరాములు చెప్పారు. 1957-58. వ సంవత్సరంలో సంఘానికి నష్టం కలిగినప్పటికి క్రమంగా పుంజుకొని ఇప్పటికి 13 లక్షల రూపాయల లాభంతో నడుస్తున్నదని శ్రీ శ్రీరాములు చెప్పారు.

కంపెనీ ఇప్పుడు దివిడెండ్లు ప్రకటించడానికి సిద్ధంగా వున్నట్టు మొత్తం ప్రతి సంవత్సరం ఒకకోటి అయిదు లక్షల రూపాయల వరకు టర్నోవర్ వున్నట్టు. దేశంలో వివిధ ప్రదేశాలలో 80 అమ్మకపు కేంద్రాలు నిర్వహిస్తున్నట్టు శ్రీ శ్రీరాములు వివరించారు. ఒక్క విశాఖపట్నంలోనే ఏటా లక్ష రూపాయల మేరకు అమ్మకాలు జరుగుతున్నట్టు చెప్పారు. సొసైటీ ప్రతి సంవత్సరం ఉద్యోగుల జీతాల నిమిత్తం తొమ్మిది లక్షలు చేనేత పనివారి వేతనాల క్రింద 60 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నట్టు శ్రీ శ్రీరాములు చెప్పారు.

సిబ్బంది కరువుభత్యం 10 రూపాయల పెంచినట్టు కూడా ఆయన తెలియచేశారు.

సికింద్రాబాద్, ఆగస్టు 22 — భారత రైల్వేలచే వుపయోగించబడుతున్న అనేక రకాల విద్యుత్ పరికరాలకు సంబంధించిన ప్రదర్శననొకటి దానిని ఇక్కడ ఏర్పాటుచేశారు.

జనవాక్యం

ప్రభుత్వం విక్రయించే పశువుల సమీకృత దాణాధర

ప్రస్తుతం పాల సేకరణ వారు లీటరు పాలకు ఇచ్చే కిమ్మతులో 50 పైసలకు పైగా లీటరు పాల ఉత్పత్తికి కావలసిన సమీకృత దాణాకే ఖర్చవుతున్నది. దాణాకు పోగా లీటరు పాలకు రాగల విలువతో పాల ఉత్పత్తికి కావలసిన ఇతర వస్తువులను సేకరించడానికి సరిపోవడం లేదు. అందువలన పాల ఉత్పత్తిదారులకు నష్టం కలుగుతున్నది ఈ స్థితే ఇంకా కొనసాగితే పాల ఉత్పత్తిదారులు నష్టపడడం, పాల ఉత్పత్తి తగ్గడం, తుదకు పాల సేకరణ స్తంభించడం జరగవచ్చు.

ప్రభుత్వం విక్రయిస్తున్న పశువుల సమీకృత దాణా అమెరికన్ పశుపోషణ విధానాన్ని అనుకరిస్తున్నది అమెరికన్ పశుపోషణ విధానాన్ని సూత్రప్రాయంగా అవగాహన చేసుకోవడం మంచిదే కాని తు చ. తప్పకుండా అనుకరించడం లాభసాటి పనికాదు. బహుశ ఈ విధానం పశ్చిమ రాష్ట్రాల సమితివారి సంహారా నమునుసరించినదే వుండవచ్చు.

అమెరికాలో పశిలా స్తి. వారి పశువులను పశునుంచి కాపాడడానికి పిండిపదార్థాలు (చిరుధాన్యాలు) హెచ్చుగా ఇస్తారు వారికి చిరుధాన్యాలు చాలా చౌక ఎకరా దిగుబడి మనకంటె పదిరెట్లు వున్నది. మన పశువులను వాతావరణం నుంచి కాపాడవలసిన అవసరం లేదు. పైగా ఈ చిరుధాన్యాలు మన దేశంలో పేద ప్రజానీకానికి ముఖ్యాహారం.

అనేక శతాబ్దాలనుంచి అమెరికావారు పశుపోషణలో శ్రద్ధ వహించడంవలన మంచి పాడి పశువులను పొందగలిగారు. వారి పశువులు పశుత్వంగం హెచ్చు దాణా తిన గలగడం, తిన్నదానిని పాలుగా మార్చుకోగలిగిన శక్తి కలిగి వున్నాయి. మన పశువులు హెచ్చు దాణా తినలేవు. తినగలిగినదంతా పాలుగా మార్చుకోలేవు.

ప్రస్తుతం సమీకృత దాణాలో 40 శాతం పిండి పదార్థాలు (చిరుధాన్యాలు) వున్నాయి ఇందులో 20 శాతం పిండి పదార్థాలను (చిరుధాన్యాలు) తగ్గించి పది శాతం నూనె తీయగా మిగిలిన తవుడు పది శాతం మొలాసస్ కలిపి విక్రయించి చేస్తే ఇప్పటి బస్తా దాణా ధర కంటె ఏడు లేక ఎనిమిది రూపాయలవరకు ఖరీదు తగ్గగలదు, పాల ఉత్పత్తిలో మిక్కిలి తగువలన లేకుండా అయ్యే ఖర్చులో లీటరు పాలకు సుమారు పది పైసలవరకు ఖర్చు తగ్గగలదు.

ప్రభుత్వానికి అనేక పశుపోషణ క్షేత్రాలు వున్నాయి. ప్రభుత్వంవారు అయా ప్రాంతాల సూచనం పిండిదేంద్లకు మన పశువులకు పనికివచ్చే పుష్టికరమైన చౌకరకపు దాణాను కనిపెట్టవలెనని ఆదేశించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

ప్రభుత్వం వారు త

మూసివేసిన పరిశ్రమల స్వాధీనానికి బిల్లు

పార్లమెంటులో రాజ్యాంగ సవరణకు మరొక బిల్లు ప్రతిపాదించనున్నట్టు కేంద్రమంత్రి పకటన

విశాఖపట్టణం, ఆగస్టు 22—

మూసివేసిన పారిశ్రామిక సంస్థలను మార్కెట్ రేట్లకు నష్టపరిహారం చెల్లించకుండా స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వానికి అధికారమిస్తూ, వచ్చే పార్లమెంటు సమావేశంలో రాజ్యాంగానికి మరొక సవరణ ప్రతిపాదిస్తారు.

కేంద్ర మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం నేడిక్కడ చాంబర్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ పై విషయం వెల్లడించారు.

రాజ్యాంగం 31 (ఎ) ఆర్టికల్‌కు సవరణ ప్రతిపాదించదలచినట్లు ఆయన అన్నారు. ఇది ఇటీవల రాజ్యాంగానికి చేసిన సవరణల కంటె ముఖ్యమైనదని ఆయన వివరించారు.

గోలక్‌నాథ్ కేసులో పార్లమెంటు అధికారాలను సుప్రీంకోర్టు కొట్టివేయడం జరిగిందని, పార్లమెంట్ అధికారాల పునర్నిర్ధారణకు మాత్రమే ఇటీవల రాజ్యాంగాన్ని సవరించడం జరిగినదని ఆయన అన్నారు.

ఆర్టికల్ 35 (ఎ) కు ప్రతిపాదించనున్న సవరణ, ప్రభుత్వ సోదరిని విధానాలను అమలు జరపడానికి ఉద్దేశించినదని శ్రీ మోహన్ కుమార మంగళం వివరించారు.

కర్మాగారం నిర్మాణ వ్యయం రు. 18 కోట్లు.

అభివృద్ధి సమతూకంలో సాగాలంటే అర్థం "సమానమైన అభివృద్ధి" అని కాదని, పరిశ్రమలను నెలకొల్పడంలో అనేక ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు.

పైనుంచి కిందివరకు ఉత్తరువులు జారీ చేసే పాత మేనేజిమెంటు పద్ధతులు, వ్యవస్థ పోవాలని, అవి బూజుపట్టాయి, విడ్డూరయోగమని ఆయన అన్నారు.

కర్మాగారం నిర్వహణలో నిర్ణయాలు చేయడంలో ఉత్పత్తిలో కార్మికులతోసహా నిబ్బంది అందరికీ ప్రవేశం వుండాలని శ్రీ కుమారమంగళం చెప్పారు.

అధునిక మేనేజిమెంటు పద్ధతులను ప్రవేశపెట్టుకోకపోతే ఉత్పత్తి పెంచలేమని. సామర్థ్యం పెరుగదని ఆయన అన్నారు.

స్థానికులకు ఉపాధి సమస్యపై భిన్నాభిప్రాయం

స్థానిక ప్రజలకు కర్మాగారంలో ఉద్యోగాల అవకాశాలకు సంబంధించి మేనేజిమెంటు చూపిన లెక్కలను శ్రీ కుమార మంగళం ఖండించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పిన అంశాలను ఆయన విశ్వసించలేదు.

అయితే కర్మాగారం ఏర్పాటుకు పీలు కల్పిస్తూ స్థలాలు ఇచ్చినవారికి ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి అంగీకరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ సంపద పరిశోధన

ముఖ్యమంత్రి సూచించినట్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఖనిజ సంపద పరిశీలన జరిపించగలమని కేంద్ర మంత్రి చెప్పారు.

ప్రభుత్వం రంగం సంస్థలలో ఉత్పత్తి అశించినంత ఎక్కువగా లేదని ఆయనన్నారు. సంస్థలలోని వుద్యోగులు అందరు అధికోత్పత్తికి అవిశ్రమ కృషి జరపాలని ఆయన సూచించారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలన్న అంశం ప్రస్తావించి తనకు అందిన సమాచారాన్నిబట్టి హెవీప్లేట్స్, వెసల్స్ ఫ్యాక్టరీలలో 1447 మంది ఉద్యోగులలో 1212 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని ఆయన అన్నారు. ఇది ప్రభుత్వ రంగం సంస్థలకు సంబంధించినంతవరకు పెద్ద సంఖ్యనని అయితే ఈ అంకెలలో తప్పులుంటే, తాము, పరిశీలించగలమని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ సంపద విశేషంగా వున్నదని, అగ్ని గుండాల ప్రాంతంలో సీసం బాగా ఎక్కువగా వున్నదని, ఖనిజ నిక్షేపాల గురించి ఇంకా విస్తృతమైన పరిశీలన జరిపించగలమని ఆయన చెప్పారు.

విశాఖలో నిర్మించే షిప్ యార్డు కర్మాగారం విషయం ప్రస్తావించి, పిడ్యుత్పత్తి సరఫరా తక్కువగా వుంటుందని చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీనిచ్చిందని, అయితే ఇది కష్టమని విద్యుత్పత్తిమండలి చెప్పిందని శ్రీ కుమారమంగళం చెప్పారు.

ముఖ్యమంత్రి పెక్కు ప్రధాన పైన అంశాల పై విస్తృతహామలంగా మాట్లాడి సందేహాలు ఆయన తీర్చినందుకు ఆయన అభినందించారు.

హెవీప్లేట్స్, వెసల్స్ ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తి 16కోట్ల రూపాయలకు పెరుగుతుందని, ఇప్పటికే ఎనిమిది కోట్ల రూపాయలవరకు "ఆర్డర్స్" వున్నాయని మంత్రి చెప్పారు.

దీనిలో ఉద్యోగుల సంఖ్య కూడా 1447 నుంచి 29 వందలకు పెరగగలదని ఆయన చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ఇది ప్రధాన పాత్ర నిర్వహించగలదని ఆయన చెప్పారు.

అంతకుముందు ఫ్యాక్టరీ డైరెక్టర్ లోద్దా చెయిర్మన్ శ్రీ ఎస్. ఎన్. దిరిగ్రామి సభికులకు స్వాగతం చెప్పారు.

చెకోస్లావాక్ ఎంబసీ అధికారి డాక్టర్ వి పెసింకో కూడా ప్రసంగించారు.

ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఎస్. వర్మ ఫ్యాక్టరీ విశేషాలను వివరించారు.

"జనాభా ఒక్కటే పరిశ్రమల స్థాపనకు ప్రాతిపదిక కారాదు"

శ్రీ మోహన్ కుమార మంగళం ఉద్ఘాటన

విశాఖపట్టణం, ఆగస్టు 22— విశాఖలో భారత్ హెవీ ప్లేట్స్, వెసల్స్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర రంగం పరిశ్రమలు వికేంద్రీకరించడానికి, సమానాభివృద్ధి సాధనకు జనాభా ఒక్కటే ప్రాతిపదిక కారాదని చెప్పారు.

(ఈ సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి ప్రసంగాన్ని "ఆంధ్రజ్యోతి" విన్నవే ప్రచురించింది—ఎడిటర్)

ఈ కర్మాగారం నిర్మాణ వ్యయం రు. 18 కోట్లు.

అభివృద్ధి సమతూకంలో సాగాలంటే అర్థం "సమానమైన అభివృద్ధి" అని కాదని, పరిశ్రమలను నెలకొల్పడంలో అనేక ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు.

పైనుంచి కిందివరకు ఉత్తరువులు జారీ చేసే పాత మేనేజిమెంటు పద్ధతులు, వ్యవస్థ పోవాలని, అవి బూజుపట్టాయి, విడ్డూరయోగమని ఆయన అన్నారు.

కర్మాగారం నిర్వహణలో నిర్ణయాలు చేయడంలో ఉత్పత్తిలో కార్మికులతోసహా నిబ్బంది అందరికీ ప్రవేశం వుండాలని శ్రీ కుమారమంగళం చెప్పారు.

అధునిక మేనేజిమెంటు పద్ధతులను ప్రవేశపెట్టుకోకపోతే ఉత్పత్తి పెంచలేమని, సామర్థ్యం పెరుగదని ఆయన అన్నారు.

స్థానికులకు ఉపాధి సమస్యపై భిన్నాభిప్రాయం

స్థానిక ప్రజలకు కర్మాగారంలో ఉద్యోగాల అవకాశాలకు సంబంధించి మేనేజిమెంటు చూపిన లెక్కలను శ్రీ కుమారమంగళం ఖండించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పిన అంశాలను ఆయన విశ్వసించలేదు.

అయితే కర్మాగారం ఏర్పాటుకు పీలు కల్పిస్తూ స్థలాలు ఇచ్చినవారికి ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి అంగీకరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ సంపద పరిశోధన

ముఖ్యమంత్రి సూచించినట్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఖనిజ సంపద పరిశీలన జరిపించగలమని కేంద్ర మంత్రి చెప్పారు.

ప్రభుత్వం రంగం సంస్థలలో ఉత్పత్తి అశించినంత ఎక్కువగా లేదని ఆయనన్నారు. సంస్థలలోని వుద్యోగులు అందరు అధికోత్పత్తికి అవిశ్రమ కృషి జరపాలని ఆయన సూచించారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలన్న అంశం ప్రస్తావించి తనకు అందిన సమాచారాన్నిబట్టి హెవీప్లేట్స్, వెసల్స్ ఫ్యాక్టరీలలో 1447 మంది ఉద్యోగులలో 1212 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని ఆయన అన్నారు. ఇది ప్రభుత్వ రంగం సంస్థలకు సంబంధించినంతవరకు పెద్ద సంఖ్యనని అయితే ఈ అంకెలలో తప్పులుంటే, తాము, పరిశీలించగలమని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ సంపద విశేషంగా వున్నదని, అగ్ని గుండాల ప్రాంతంలో సీసం బాగా ఎక్కువగా వున్నదని, ఖనిజ నిక్షేపాల గురించి ఇంకా విస్తృతమైన పరిశీలన జరిపించగలమని ఆయన చెప్పారు.

విశాఖలో నిర్మించే షిప్ యార్డు కర్మాగారం విషయం ప్రస్తావించి, విద్యుత్పత్తి సరఫరా తక్కువగా వుంటుందని చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీనిచ్చిందని, అయితే ఇది కష్టమని విద్యుత్పత్తిమండలి చెప్పిందని శ్రీ కుమారమంగళం చెప్పారు.

ముఖ్యమంత్రి పెక్కు ప్రధాన పైన అంశాల పై విస్తృతహామలంగా మాట్లాడి సందేహాలు ఆయన తీర్చినందుకు ఆయన అభినందించారు.

హెవీప్లేట్స్, వెసల్స్ ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తి 16కోట్ల రూపాయలకు పెరుగుతుందని, ఇప్పటికే ఎనిమిది కోట్ల రూపాయలవరకు "ఆర్డర్స్" వున్నాయని మంత్రి చెప్పారు.

దీనిలో ఉద్యోగుల సంఖ్య కూడా 1447 నుంచి 29 వందలకు పెరగగలదని ఆయన చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ఇది ప్రధాన పాత్ర నిర్వహించగలదని ఆయన చెప్పారు.

అంతకుముందు ఫ్యాక్టరీ డైరెక్టర్ లోద్దా చెయిర్మన్ శ్రీ ఎస్. ఎన్. దిరిగ్రామి సభికులకు స్వాగతం చెప్పారు.

చెకోస్లావాక్ ఎంబసీ అధికారి డాక్టర్ వి పెసింకో కూడా ప్రసంగించారు.

ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఎస్. వర్మ ఫ్యాక్టరీ విశేషాలను వివరించారు.

రూపాయి - డాలరు రేటు మారబోదు

(1 వ పేజీ తరువాయి)

కాకుండా పోతున్నాయని ఆందోళన చెందుతున్నారు."

జపాన్ బ్యాంకిచే డాలర్ కొనుగోలు

టోక్యో, ఆగస్టు 22— జపాన్ బ్యాంకి నిన్న ఎక్స్ఛేంజి బ్యాంకులనుంచి 40 కోటిమేరకు అమెరికన్ డాలర్లను కొనుగోలుచేసింది.

డాలరు-యెన్ మారకం రేటు స్థిరంగా వుండేటట్టు చూడడానికి జపాన్ బ్యాంకి ఇట్టి చర్య గైకొన్నది.

ఒక్కొక్కటి 357 37 యెన్‌లు చొప్పున అమెరికన్ డాలర్లను కొనుగోలు చేసినట్టు బ్యాంకి ప్రకటించింది.

టోక్యో స్టాక్ ఎక్స్ఛేంజిలో ప్రారంభంలో పెద్ద ఎత్తున జరిగిన అమ్మకాలు క్రమంగా తగ్గిపోయాయి. కొన్ని సెక్యూరిటీల సంస్థలు మార్కెట్‌ను ప్రోత్సహించడానికి డాలర్ కొనుగోలు నిర్వహించాయి నిన్నటికి మొత్తంమీద డాలర్ల కొనుగోలు పరిమితమైన స్థాయికి వచ్చింది. దాదాపు 1300 లక్షల డాలర్లు చేతులు మారాయి.

కరెన్సీ సరుబాటుకు అమెరికా పథకం

టోక్యో, ఆగస్టు 22— ప్రస్తుతం వాషింగ్టన్ సందర్శిస్తున్న జపనీస్ ఉన్నతాధికారి ఒకరు నిన్న తమ ప్రభుత్వానికి చాలా సంపూర్ణ, కరెన్సీ సర్దుబాట్లపై సమగ్ర పథకాన్ని అమెరికా ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు.

ఆర్థిక మంత్రిత్వ శాఖలో ప్రత్యేకమైన సలహాదారు శ్రీ యసుకెకషివాగి తమ ప్రభుత్వానికి పంపిన నివేదికలో కరెన్సీ సర్దుబాట్లు జరిగేవరకు పరిశీలన సర్ఛార్జీకి అమెరికా కొనసాగించవచ్చునని సూచించారు.

శ్రీ కషివాగి తన అమెరికా, పశ్చిమ యూరప్ పర్యటనలనుంచి తిరిగి వచ్చిన తర్వాతనే కరెన్సీ సమస్యపై తన భావి విధానాన్ని జపాన్ విడుదలచేయనుందని భావిస్తున్నారు. అప్పటివరకు యూరోపియన్ కామన్ మార్కెట్ రాజ్యాలు తీసికొనగల చర్యలను జపాన్ శ్రద్ధగా గమనిస్తుంది. వచ్చే వారంలో యూరప్‌లో ఎక్స్ఛేంజి మార్కెట్లు తిరిగి ప్రారంభం కానున్నాయి.

ఫ్రెంచి ప్రతిపాదనలకు ప్రపంచ ద్రవ్యనిధి ఆమోదం

వాషింగ్టన్, ఆగస్టు 22— రేపు సోమవారంనాడు రెండు అంచెల పదేళ్ల మారకపు పద్ధతిని ప్రవేశపెట్టడానికి ఫ్రాన్సు చేసిన ప్రతిపాదనలను నిన్న రాత్రి అంతర్జాతీయ ద్రవ్యనిధి ఆమోదించింది.

ప్రపంచ ద్రవ్యనిధి కార్యవర్గ సమావేశం జరిగిన తర్వాత విడుదలైన సంక్షిప్త ప్రకటనలో ఈ విషయం వెలడ్డయింది.

అంతర్జాతీయ ద్రవ్య నిధిలో ప్రస్తుతం కానవస్తున్న అసాధారణ పరిణతుల దృష్ట్యా ఫ్రెంచి ప్రతిపాదనలను ఆమోదించినట్టు ఈ ప్రకటన తెల్పుతున్నది.

సోమవారంనాడు ద్విపక్షమైన ద్రవ్య మారకపు మార్కెట్‌ను ప్రవేశపెట్టడానికి నిశ్చయించినట్టు ఫ్రెంచి ప్రభుత్వం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు తెలియజేసింది.

ఈ కొత్త పద్ధతి ప్రకారం ఒక స్థాయిలో అధికారపు మార్కెట్ పనిచేస్తుంది. ప్రస్తుతానికి వాణిజ్యం, అధికార సంబంధమైన లావాదేవీలు ఈ మార్కెట్ ద్వారా స్థిరమైన విలువలపై కొనసాగుతాయి.

మరొక స్థాయిలో ద్రవ్య వినిమయ పని చేస్తుంది. గిరాకీ-సరఫరా ఇట్టి ఈ మార్కెట్‌లో హెచ్చు తగ్గులు వుంటాయి. ఈ విధంగా అనుమతి పొందిన ఇతర రకాల ద్రవ్య వ్యవహారాలు కొనసాగుతాయి.

వాణిజ్యపు డాలర్ మారకపు రేటు ప్రమాణాన్ని పరిరక్షించి ద్రవ్య సంబంధమైన డాలర్ మారకం రేటులో హెచ్చు తగ్గులకు అవకాశాలు కల్పించడానికి ఫ్రాన్సు నిశ్చయించింది.

డాలర్‌ను బంగారంలోకి మార్చుకొనడాన్ని నిషేధిస్తూ క్రిందట వారాంతంలో ప్రెసిడెంట్ నిక్సన్ నిర్ణయాన్ని వెలువరించిన దృష్ట్యా ఫ్రాన్సు ఇటీ చర్యలు తీసికొన్నది.

పాకిస్తాన్ మాజీ రాయబారి

లండన్, ఆగస్టు 22— షేక్ ముజిబుర్ రహమాన్ పై విచారణను పద్ధంపట్ల విరసనగా తాను పదవిని విసర్జించి లండన్ వచ్చి, బంగ్లాదేశ్ ఉద్యమంలో చేరనని ఇరాక్‌లోని పాకిస్తాన్ మాజీ రాయబారి అబుల్ ఫతే చెప్పారు.

తాను టాక్సీలో కువాయిట్ వచ్చి అక్కడ నుంచి విమానంలో లండన్ చేరుకున్నానని ఆయన విలేకరులతో చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో వేసవిసెగ, ప్రత్తి సేద్యం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22 — ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో పశ్చిమ బెంగాల్‌లోని సుందర వనాల ప్రాంతంలో పదివేల ఎకరాలలో వేడిసెగ, లక్ష ఎకరాలలో కృష్ణ ప్రత్తి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సేద్యం చేస్తుంది.

ఈ విషయాన్ని నేడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో పశ్చిమ బెంగాల్ వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎస్. బి. దాస్ గుప్త, మార్కెట్ రీసెర్చి అసిస్టెంట్ శ్రీ ఎస్. ఎన్. ప్రకాశ్ తెలియజేశారు.

కడచిన సంవత్సరం తాము ఆంధ్రప్రదేశ్ నుంచి కృష్ణ ప్రత్తి విత్తనాలను తీసుకొనివెళ్ళి సుందర వనాల ప్రాంతంలోని 30 వేల ఎకరాలలో వండించినట్టు తెలియజేశారు.

ప్రయోగాత్మకంగా పండించిన పంట ఫలప్రదమైందని అన్నారు.

తమ రాష్ట్రంలో ప్రత్తిని పండించడానికి 500 టన్నుల ప్రత్తి విత్తనాలను తీసుకొని పోనున్నట్లు పశ్చిమ బెంగాల్ అధికారులు తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్ కొత్త గవర్నర్

కలకత్తా, ఆగస్టు 22— పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా శ్రీ ఎ. ఎల్. డియాస్ నిన్న సాయంత్రం రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ డియాస్ పశ్చిమ బెంగాల్ గవర్నర్‌లో ఏడవవారు. శ్రీ రాజగోపాలాచారి, కీర్తిశేషులైన డాక్టర్ కె. ఎన్. కట్జూ, కీర్తిశేషులైన డాక్టర్ హరేంద్రకుమార్ ముఖర్జీ, మిస్ పద్మజానాయుడు, శ్రీ ధర్మవీర, శ్రీ ఎస్. ఎస్. ధవాన్ ఇంతకుముందు ఈ రాష్ట్రానికి గవర్నర్‌గా పనిచేశారు.

మంచినీటి కొరతకు విద్యుత్ శాఖ రూల్స్‌తో డ్రామా

తూర్పు గోదావరి జిల్లాలోని 18 గ్రామాలలో పరిస్థితి

రాజమండ్రి, ఆగస్టు 22—రాజానగరం పంచాయతి సమితి ప్రాంతంలోని 18 గ్రామాలకు దాదాపు పూర్తిగా మంచినీటి కొరత ఏర్పడిందని సమితి అధ్యక్షుడు శ్రీ ముద్రగడ భీమరాజు నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఆ గ్రామాలలో గొట్టపు బావులు వున్నా ఎలక్ట్రిసిటీ బిల్స్ చెల్లించనందుకు విద్యుత్ శాఖ కనక్షన్లు తీసివేయడంతో బావులు పని చేయడంలేదు.

ఈ పంచాయతీల ఆదాయం వాటికి చాలదని చెల్లించవలసిన బిల్స్ మొత్తం చాలా వున్నవని, జిల్లా పరిషత్‌గాని, కలెక్టర్‌గాని కలుగజేసుకొని మంచినీటి కొరతనుంచి గ్రామాలను రక్షించాలని కూడా కోరారు.

అహారధాన్యాల దిగుమతి

డిసెంబర్‌నుంచి నిలిపివేయాలని కేంద్రం సంకల్పం

ఇండోర్, ఆగస్టు 22— ఆహారధాన్యాల దిగుమతిని డిసెంబర్‌నుంచి నిలిపివేయాలని లోగడ ఒప్పందం అయిన ధాన్యంలో మిగిలి వున్న మొత్తం తప్ప కొత్తగా దిగుమతి చేసుకొనరాదని కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్టు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే చెప్పారు.

ఆహార ధాన్యాల దిగుమతి అమెరికాలో పి. ఎల్. 480 నిధుల క్రింద కొత్త ఒప్పందం కుదుర్చుకొనరాదని నిర్ణయించినట్టు ఆయన పత్రికలవారితో చెప్పారు.

మొన్న అపోలో—15 చంద్రమండలంపై దిగినప్పుడు జేమ్స్ ఇర్విన్ అక్కడి ప్రతిష్ఠించిన అమెరికన్ పతాకానికి వందనంచేస్తున్న దృశ్యం. చంద్రమండల యాత్రికులు చంద్రోపరితలంపై తిరుగాడడానికి వుపయోగించిన యంత్రశకటాన్ని, చంద్రశకటాన్ని చిత్రంలో చూడవచ్చు

రహమాన్‌తో చర్చలకు బ్రోహి ప్రయాణం

తానెక్కడికి వెడుతున్నదీ తనకే తెలియదని డిఫెన్స్ న్యాయవాది ప్రకటన

రావల్పిండి, ఆగస్టు 21— మిలిటరీ కోర్టు రహస్య విచారణ సందర్భంగా "బంగ్లా బంధు" ముజిబుర్ రహమాన్‌కు డిఫెన్స్ న్యాయవాదిగా పని చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నియమించిన మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. బ్రోహి, ఈరోజు సాయంత్రం తాను ప్రప్రథమంగా రహమాన్‌ను కలుసుకొనసున్నానని ప్రకటించారు.

"నేనెక్కడికి వెడుతున్నానో నాకే తెలియదు. అంత రహస్యంగా వుంచారు" అని బ్రోహి అన్నారు.

రహమాన్ పై రహస్య విచారణ పద్ధతులకు సంబంధించిన పరామర్శలన్నింటిని స్థానిక పాలకులు అతి రహస్యంగా వుంచుతున్నారు.

ఢాకాలో సైన్యం నిర్బంధ విధానం ప్రారంభమైనప్పటినుంచి—మార్చి 26 న రహమాన్‌ను అరెస్టు చేసినప్పటినుంచి—తాను పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించాడన్న ఆరోపణ నిజంకాదని, నేరం చేయలేదని రహమాన్ చెబుతున్నారు.

రహమాన్‌తో చర్చల అనంతరం బ్రోహి తిరిగి కరాచీ చేరుకుంటారని, రహమాన్ డిఫెన్స్‌కు ప్రయత్నాలుచేస్తారని అభిజ్ఞ వర్గాలు తెలుపుతున్నాయి.

యాహ్యాఖాన్ ప్రత్యేక దూత మాస్కో యాత్ర

సోవియెట్ ప్రభుత్వంతో సంప్రతింపుల కోసం సెప్టెంబరులో పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ప్రత్యేక దూత సుల్తాన్ మహమ్మద్ ఖాన్ మాస్కోకు రానున్నట్టు మాస్కో వర్గాలద్వారా తెలియవచ్చింది.

తూర్పు బెంగాల్ పరిణామాలవల్ల సోవియెట్ పై ఖరీలో మార్పుకోసం ఈ దూత ప్రయత్నించవచ్చునని తెలుస్తున్నది.

బంగ్లా శరణార్థుల సంఖ్య 79.62 లక్షలకు పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 21— ఇండియాకు వచ్చిన బంగ్లాదేశ్ శరణార్థుల సంఖ్య ఈ నెలలో మొత్తం 79.62 లక్షలకు పెరిగింది.

జూన్‌లో వీరివలస నెలకు 68 వేల మంది చొప్పున వుంటే, ఆ సంఖ్య జులైలో 26 వేలకు తగ్గింది. మళ్ళీ ఈ నెలలో 40 వేలకు పెరిగింది.

రాజేంద్రనగర్ ప్రాంతంలో గట్టి పోలీసు బందోబస్తు

కళాశాల విద్యార్థుల, దుకాణదారుల సంఘర్షణ ఫలితంగా

న్యూఢిల్లీ, ఆగస్టు 21— స్థానిక కళాశాల విద్యార్థులకు, దుకాణదారులకు మధ్య నిన్న జరిగిన సంఘర్షణ వల్ల రాజధాని లోని రాజేంద్రనగర్ ప్రాంతంలో సివిలియన్ అధికారి అజమాయిషీ క్రింద నేడు గట్టి పోలీసు కావలా ఏర్పాటు చేశారు.

భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించడానికి దుకాణదారులు రహస్యంగా సమావేశమయ్యారు. కళాశాలను నేడు మూసివేశారు.

"నాకుఅన్నీతెలుసు, పరిపూర్ణత్వం లేదు"

విశాఖలో గోష్ఠి ప్రారంభిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, ఆగస్టు 22— ప్రపంచజ్ఞానంలో తాను అరితేరిన అనుభవజ్ఞుడనని, అయితే జీవితంలో ఏ రంగంలోను ప్రత్యేక పరిజ్ఞానం తనకు లేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ జరిగిన "యూనివర్సిటీ పరిశ్రమల సమన్వయం" గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్యానించారు.

అయితే దాని అర్థం "అన్నింటిలో అంచె వేసినచేయి—ఎందులోను పరిపూర్ణ జ్ఞానం లేదు" (జాక్ ఆఫ్ ఆల్ ట్రేడ్స్ అండ్ మాస్టర్ ఆఫ్ నన్) అని ఆయన వివరించారు.

గోష్ఠికి హాజరైనవారికి పంచిపెట్టిన తన ప్రసంగవాఠం గురించి ప్రస్తావిస్తూ అలా అన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగపాఠం ముద్రించబడి వుంది.

ఈ ప్రసంగం తనదికాదని, తన కార్యదర్శి వ్రాసినదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అనగానే సభలో అందరూ నవ్వారు.

గోష్ఠిని కేంద్ర మంత్రి ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు.

తాను కొత్తగా మంత్రి పదవిని స్వీకరించానని, మంత్రి ప్రసంగాన్ని కార్యదర్శి వ్రాసి ఇస్తాడని, గాని అది మంత్రి చదవకపోయినా పరవాలేదన్న సంగతి గాని ముఖ్యమంత్రి వల్ల తెలిసిందని శ్రీ మోహన్ కుమార మంగళం అన్నారు.

మంత్రులుప్రసంగాలు స్వయంగా వ్రాసుకోవాలా?

విశాఖపట్టణం, ఆగస్టు 22—మంత్రులు తమ ప్రసంగాలు తామే వ్రాసుకోవాలా?

నేడిక్కడి జరిగిన గోష్ఠిలో పంచిపెట్టిన తన ప్రసంగాన్ని తన సెక్రటరీ వ్రాశారని, అయితే దానిలో ఏదయినా దాగుంటే అయన పరోక్షంగా మాత్రమే అభినందన పొందుతారని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

తరువాత కేంద్ర మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం మాట్లాడుతూ, "మీ ముఖ్యమంత్రి ఎలాంటివారైనా అనుభవపరుడుకాడ"ని చమత్కరించారు.

తాను కూడా సెక్రటరీ తయారుచేసిన ప్రసంగాన్ని చదువుతానని, అయితే అరుపుగా వ్యాఖ్యలు చేస్తానని ఆయన అన్నారు.

తెలంగాణాకు స్పెషల్ గ్రాంటు

(1 వ పేజీ తరువాయి)

ఇచ్చారు. అసిమా రాజకీయాలలో నూతన అధ్యాయానికి దారితీయాలని ఇటీవర్యగైకొన్నందుకు ప్రధాని శ్రీమతి గాంధీని అభినందించారు. సమానభావాలు కలిగిన ఇతర దేశాలతో ఇట్టి ఒప్పందాలు జరగగలవన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

నాగార్జున సాగర్ ఎడమ కాలవ పోచంపాడు ప్రాజెక్టు కాలవలకు సంబంధించి అవకతవకలు గురించి వచ్చిన ఫిర్యాదులపై దర్యాప్తు జరిపి రెండు నెలలలో ఒక వేదిక సమర్పించడానికి పార్లమెంటుసభ్యులు డాక్టర్ జి. ఎస్.మేల్కోటే అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు.

మొత్తం అరు గంటలసేపు జరిగిన సమావేశానికి సమితి చెయిర్మన్ డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రదర్శనలు జరపడానికి ప్రజా సమితి నిర్ణయం

బంగ్లా విమోచనోద్యమానికి మద్దతు సూచనగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22—బంగ్లాదేశ్ విమోచనోద్యమం పట్ల మద్దతు సూచనగా తెలంగాణా ప్రజా సమితి, ఇక్కడ, జిల్లాలలోను ప్రదర్శనలు జరపడానికి నిర్ణయించింది.

నిన్నటి సమావేశమైన ప్రజాసమితి కార్యవర్గం ఆగస్టు 28 వ తేదీ హైదరాబాద్‌లో సెప్టెంబర్ 12 వ తేదీ ఖమ్మం, 14 మహబూబ్‌నగర్, 18 వరంగల్, 19 కరీంనగర్, 20 బెల్లంపల్లి 23 నిజామాబాద్, 24 అదిలాబాద్, 25 నల్లగొండ, 26 మెదక్‌లలో ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించింది.

అయితే వేల శరణార్థుల కుటుంబాలకు తెలంగాణాలో వసతి కల్పించాలన్న చెయిర్మన్ సూచనను కార్యవర్గం ఆమోదించింది.

ప్రధానితో డాక్టర్ చెన్నారెడ్డి జరిపిన చర్చల గురించి సమావేశంలో చర్చించారు.

యాన్కీ ఇండియా

ఇండోనేషియా పరిణామాలపై ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 22— ఇండోనేషియా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇండోనేషియా ఆక్రమణ ఆలోచనను ఇండియా తిరస్కరించాలని "యాన్కీ ఇండియా" పత్రిక సంపాదకీయం వ్రాసింది.

ఇండోనేషియా ఆక్రమణ ఆలోచన ఇండియా తిరస్కరించకపోతే,

ముడిపెట్రోల్ శుద్ధికి అమెరికన్ కంపెనీల తిరస్కృతి : ఢిల్లీ వర్గాల ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 21— తాత్కాలికంగా అదనపు ముడి పెట్రోల్‌ను శుద్ధి చేసేందుకు తమ కర్మాగారాల అదనపు ఉత్పత్తి శక్తిని వినియోగించేందుకు, తద్వారా బంగ్లాదేశ్ పరిస్థితివల్ల పెట్రోలియం ఉత్పత్తులకు పెరిగిన గిరాకీని అందుకునేందుకు దేశంలోని రెండు అమెరికన్ పెట్రోలియం కంపెనీలు ("ఎస్సో"), "కాల్టెక్స్" నిరాకరించాయి.

పోతే, మూడవ విదేశీ కంపెనీయైన బ్రిటిష్ యాజమాన్యం క్రిందవున్న "బర్మా షెల్" ప్రభుత్వం సూచనను ఆమోదించింది. బొంబాయి వద్ద తన పెట్రోల్ శుద్ధి కర్మాగారంలో ముడి పెట్రోల్‌ను దశలవారీగా శుద్ధిచేయడం ప్రారంభించింది.

ప్రభుత్వ ప్రతిపాదనను త్రోసివుచ్చిన అమెరికన్ కంపెనీల వైఖరివల్ల ఢిల్లీ పరిశీలకులు ఆశ్చర్యం ప్రకటించుతున్నారు. ముఖ్యంగా బంగ్లా సంక్షోభం సమయంలో ఈ కంపెనీల వైఖరిని గర్హిస్తున్నారు.

1965 లో ఇండో - పాకిస్తాన్ ఘర్షణ సందర్భంలో కూడా ఈ రెండు కంపెనీలు, రూపాయి మారకం వనద్లు ఆధారంగా ప్రభుత్వం దిగుమతి చేసుకున్న పెట్రోలియం ఉత్పత్తులను మార్కెట్ చేయడానికి నిరాకరించడాన్ని ఈ సందర్భంగా పరిశీలకులు జ్ఞప్తికి తెస్తున్నారు.

కాబట్టి శుద్ధిచేసుకోవలసిన ముడి సరకు నిల్వ వుండిపోయిందని, అందువల్ల ప్రస్తుతానికి అదనపు ముడిసరకును కాము అడిందలేమని ఈ కంపెనీలు ప్రభుత్వానికి తెలియజేశాయట.

మహ్మదుల్ ఉస్మానీ అరెస్టు

తూర్పు బెంగాల్ అవామీ పార్టీ కార్యదర్శి

కరాచి, ఆగస్టు 21— తూర్పు బెంగాల్‌లోని నేషనల్ అవామీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మహ్మదుల్‌హక్ ఉస్మానీని "దట్టవిదుష్టమైన రాజకీయ కార్యకలాపాల"లో పాల్గొంటున్న ఆరోపణపై పాకిస్తానీ పాలకులు నేడు అరెస్టు చేసినట్టు ఇక్కడ ప్రకటన వెలువడింది.

అవామీ పార్టీ ప్రముఖ నాయకులలో ఒకరైన ఉస్మానీని అదు నెలంపాటు జైలులో వుంచనున్నారు.

అప్పు పొందండి

రు. 500 నుంచి రు. 12 000 వరకు వివాహము, వ్యాపారము ఇలా కారణాలు వగైరాలకు 60 నెలవాయిదాలపై తిరిగి చెల్లించేవిధంగా వ్యక్తిగత సెక్యూరిటీపై అప్పు పొందండి. ప్రాస్పెక్టస్‌కు 50 పైసా స్టాంపులు పంపండి.

PIONEER FINANCE (P) Ltd,
346, Jiwan Singh Rd,
AMRITSAR.

వాయిదాలపై ట్రాన్సిస్టరు



"ఇండో" ట్రాన్సిస్టరు, 3 బ్యాండ్ ఆల్ వేవ్ రేంజ్ (ఎసి మోడల్) రెండు సంవత్సరాల గ్యారంటీ. నెలకు రు. 5/- చొ వాయిదాపై ప్రతి గ్రామము పట్టణమునకు పంపబడును. ధర రు. 125/ నేడే ఆర్డరివ్వండి

I.J.T Wazirpur,(A J.)Delhi-7.

1970 సంవత్సరపు ఐక్యత అవార్డు

ప్రధానికి బహూకరణ

హైదరాబాద్, ఆగస్టు 21— దేశంలో మత సామరస్యం సాధించడంలో ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఐక్య హిందూ - ముస్లిం ఫ్రంట్ ఏర్పాటు చేసిన 1970 సంవత్సరపు ఐక్యత అవార్డును ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి బహూకరించారు.

నేటి రాత్రి ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక సభలో ఈ అవార్డు ప్రధాని తరపున కేంద్ర గృహ నిర్మాణ శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ రాష్ట్ర గవర్నరు ఖందూభాయ్ దేశాయ్‌నుంచి స్వీకరించారు.

అవార్డును బహూకరిస్తూ గవర్నర్, బంగ్లాదేశ్ సమస్య ఇండియా, పాకిస్తాన్‌లకు మాత్రమే సంబంధించినది కాదన్నారు. మొత్తం ప్రపంచానికి సంబంధించినదన్నారు.

రాష్ట్రంలో మతోద్రేకాలు లేనందుకు శ్రీ దేశాయ్ సంతోషం వెలిబుచ్చారు.

న్యూయార్క్‌లో అలీన దేశాల సమావేశం

న్యూయార్క్, ఆగస్టు 21— ఐక్యరాజ్య సమితి అసెంబ్లీ 26 వ సమావేశం సందర్భంగా అలీన దేశాలు న్యూయార్క్‌లో సమాలోచనల నిమిత్తం సమావేశం కానున్నాయని టాంజంగ్ వార్తాసంస్థ ప్రకటించింది.

ప్రపంచంలో ఉద్రిక్తత తగ్గించడానికి కీలకమైన సమస్యలకు పరిష్కారమార్గం చూసేందుకు అలీన దేశాలు కొన్ని ఉమ్మడి చర్యలను సూచించనున్నాయి.

సెప్టెంబర్ ఆఖరులో శ్రీ చవాన్ వాషింగ్టన్ యాత్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 21— సెప్టెంబర్ ఆఖరి వారంలో వాషింగ్టన్‌లో ప్రారంభం కానున్న ఐఎంఎఫ్ వార్షిక సమావేశాలకు భారత దేశం తరపున ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ హాజరుకానున్నారు.

మైసూరు అసెంబ్లీ ఎన్నికలు

1972 మార్చిలో జరుగుతాయని కాంగ్రెస్ ఎం. పి. వెల్లడి

గుల్బర్గా, ఆగస్టు 21— మైసూరు అసెంబ్లీకి ఎన్నికలు 1972 మార్చిలో జరుగుతాయని పార్లమెంటు సభ్యులు, అధికార కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ కొలూరు మల్లప్ప మీడియావారితో చెప్పారు.

పార్టీ ఎన్నికలు 1972 సెప్టెంబర్‌లోగా జరుగుతాయని కూడా ఆయన చెప్పారు.

పోతే, కాంగ్రెస్‌నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరేవారికి అనుమతి నివ్వాలని పార్టీ నిర్ణయించిందని ఆయన చెప్పారు.

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ఆగస్టు 20 వ తేదీన మాట్లాడుతూ హింసాయుత పద్ధతులను విడనాడి, పాకిస్తాన్ దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న సమయంలో మొత్తం జాతితో సమైక్యం కావాలని నక్సలైట్లకు విజ్ఞప్తి చేసినట్టు తంజావూరు వార్త.

జకర్తాలో ఇండోనేషియా విదేశాంగ మంత్రి ఆదమ్ మాలిక్‌తో దుచ్చటిస్తున్న ఇండియా విదేశాంగమంత్రి సర్దార్ స్వర్ణ సింగ్

కోడూరు గ్రామంలో నక్సలైట్స్ దోపిడీ

4 వేల విలువగల సొత్తు అపహరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఆగస్టు 21— ఇక్కడకు సుమారు 35 మైళ్ళ దూరంలో వున్న దివి తాలూకాలోని కోడూరు గ్రామానికి చెందిన శ్రీ వి. వెంకటేశ్వర్లు ఇంటిపై మొన్న రాత్రి సుమారు 10-30 గంటలకు సుమారు 80 మంది కర్రలతో దాడిచేసి, ఇంటి తలుపులు బద్దలకొట్టి, సుమారు 4087 రూపాయల విలువగల 40 బస్తాల ధాన్యం, అయిదు బస్తాల వేరుశెనగకాయలు, బంగారు ఆభరణాలు, నగదు దోచుకుపోయినట్టు ఇక్కడ జిల్లా పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి పుల్లారెడ్డి పోలీసుబలంతో వెంటనే ఆ గ్రామంవెళ్ళి 15 బస్తాల ధాన్యాన్ని తిరిగి స్వాధీనం చేసుకొన్నారు. నక్సలైట్స్ అని భావిస్తున్న నలుగురిని కస్టడీలోకి తీసుకొన్నారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. విజయరామారావు కూడా నిన్న ఆ గ్రామం సందర్శించారు.

ఇలాంటి దోపిడీ ఇదే గ్రామంలో నక్సలైట్స్ ఒక సంవత్సరంక్రితం చేశారు.

తూర్పు బెంగాల్ నుంచి వచ్చిన కాంతి శికుంకు 37 లక్షల రూపాయల మేరకు దక్షిణ కొరియా వారిమధ్యిచ్చినట్టు నిన్న సియోల్‌లో విదేశాంగశాఖ ప్రకటించింది.

కోర్టులలో పేరుకుపోయిన సివిల్, క్రిమినల్ కేసులు

కేంద్ర న్యాయశాఖ మంత్రి ఆందోళన

కాన్పూర్, ఆగస్టు 21— దేశంలో వివిధ కోర్టులలో చాల సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారంకాకుండా చాలాకాలంగా పెరుకుపోయి వున్నాయని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే నేడు ఆందోళన ప్రకటించారు.

అస్సాంలోకి వచ్చిన బెంగాల్ పరిస్థితి మరీ దారుణంగా వున్నదని. అక్కడ ఒక్క కలకత్తా హైకోర్టులోనే ఇప్పటికీ విచారణకు రాని కేసులు 46 వేలు వున్నాయని మంత్రి పేర్కొన్నారు.

పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీగోఖలే ఈ విషయాలు వెల్లడించారు.

బెంగాల్ తరువాత ఉత్తరప్రదేశ్ ద్వితీయ స్థానంలో వున్నదని. అక్కడ 40 వేల కేసులు పెండింగ్‌లో వున్నాయని చెప్పారు.

ఈ కేసుల బకాయిల విషయమై విచారణ జరుపుకున్న కమిటీ నివేదికకోసం ప్రభుత్వం వేచివున్నదని, నివేదిక అందగానే ప్రజలకు న్యాయం కలిగేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శ్రీ గోఖలే చెప్పారు.

జడ్జీల సంఖ్యను పెంచడంద్వారా, కోర్టుల సంఖ్య పెంచడంద్వారా న్యాయం కలిగించడంలో జాప్యాన్ని తొలగించలేమనిఆయన అన్నారు.

అసలు మొత్తం పద్ధతే తప్పుగా ఉన్నదని. న్యాయ నిర్వహణ పద్ధతులను సరళం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నదని ఆయన సూచించారు.

అంతకు ముందు శ్రీ గోఖలే కాన్పూర్ బార్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ, న్యాయపద్ధతి అంటే కేవలం దేశంలో శాంతి భద్రతలు కాపాడుటకుకాదని చెప్పారు.

మారుతున్న సమాజంలో, సాంఘిక మార్పులు కొనిరావడానికి న్యాయపద్ధతిని సాధనంగా చేయాలని కోరారు.

సుప్రీం కోర్టులో కావేరినీటి తగాదా

తమిళనాడు దావాలో కేరళ కక్షిదారుగా చేరనున్నదట

తిరువేంద్రం, ఆగస్టు 21— కావేరీ నదీ జలాల వివాదంపై సుప్రీంకోర్టులో తమిళనాడు వేసిన దావాలో తానుకూడా కక్షిదారుగా వ్యవహరించడానికి కేరళ ప్రభుత్వం పట్టుబట్టింది.

న్యూఢిల్లీలో వున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సంహాదారు చేసిన సూచన ననుసరించి ఈ కేసులో తన వాదాన్ని వినిపించడానికి కేరళ ప్రభుత్వం నిర్ణయించింది

చర్చలద్వారా వివాదాన్ని పరిష్కరించడంలేకపోతే ట్రిబ్యునల్‌కు నివేదించాలని కేరళ కోరుతున్నది.

"వరదల నివారణకు శాశ్వత కమిషన"

కమ్యూనిస్టు పార్టీ జాతీయ కమిటి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 21— వరద నివారణకు, దాని నివారణకు తగిన చర్యలు రూపొందించడానికి బ్రహ్మపుత్ర కమిషన్ పద్ధతిలో గంగానదివంటి ఇతర ప్రధాన నదులకు కూడా ఒక శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ ఒక తీర్మానంలో కోరింది. వారం రోజులపాటు జరిగిన కౌన్సిల్ సమావేశం నిన్నటితో ముగిసింది.

రాయలసీమ జిల్లాల కలెక్టర్ల సమావేశం

ఈ నెలాఖరుకు కర్నూలులో ఏర్పాటు

కర్నూలు, ఆగస్టు 22 — దుర్భిక్ష పరిస్థితిని గురించి చర్చించడానికి కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, ఒంగోలు, నెల్లూరు జిల్లాల కలెక్టర్ల సమావేశం వచ్చే 30 31 తేదీలలో కర్నూలులో జరుగుతుంది. సహాయక చర్యలు సివిల్ సప్లయిస్‌ను గురించికూడా ఆ సమావేశంలో చర్చిస్తారు. సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ విఠలరావు కూడా సమావేశానికి హాజరౌతారు.

హిందీ మహావిద్యాలయ ఉత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22— సికింద్రాబాద్‌లోని హిందీ మహావిద్యాలయ సప్తవత్సరాంతపు ఉత్సవం(వ్యాలిడిక్టరీ) మొన్న జరిగింది.

శ్రీ డి. సి. ముఖర్జీ సభకు అధ్యక్షత వహించి, విద్యార్థులకు బహుమతులను ఎంచిపెట్టారు.

శ్రీ యశ్వంతరావు ముఖ్య అతిథికి స్వాగతం చెప్పగా ప్రిన్సిపాల్ శ్రీ టి. లక్ష్మీనారాయణ నివేదిక సమర్పించారు.

రాష్ట్ర హిందీ ప్రచారసభ కార్యదర్శి ఎస్. నారాయణరావు హిందీ ప్రచారానికి సభ చేస్తున్న కృషిని వివరించారు.

కుమారి వైజయంతిమాల లలిత సంగీత కచేరి నిర్వహించగా, కుమారి శాంతాబాయ్, శ్రీ సోమనాథ్ మిమిక్రీ చేశారు

ఇండియా జపాను రాయబారి శ్రీ ఉసుమ ఆగస్టు 21 వ తేదీన కేబుల్ కార్పొరేషన్ ఫ్యాక్టరీని సందర్శించినట్టు బెంగుళూరు వార్త.

చిట్టగాంగ్ రేవులో మూడు నౌకల ప్రేల్చివేత

ముక్తివాహిని గెరిల్లాల చర్య

అగర్తలా, ఆగస్టు 22 — ముక్తివాహిని గెరిల్లాదళాలు చిటగాంగ్ రేవువద్ద మూడు నౌకలను ప్రేల్చివేసినట్టు సరిహద్దు ఆవలి వైపునుంచి అందిన విశ్వసనీయ సమాచారం వల్ల తెలుస్తున్నది.

వీటిలో రెండు నౌకలు పాకిస్తాన్‌కు చెందినవని, మూడవది విదేశీనౌక అని వీటిలో ఆనవనారు, యంత్రాలు వున్నాయని తెలుస్తున్నది.

ప్రేలుడు పలితంగా నౌకలు పూర్తిగా ధ్వంసమైనవని, ప్రజలు భయభ్రాంతులై పారిపోయారని తెలుస్తున్నది

ఈ సంఘటన తరువాత చిట్టగాంగ్ రేవు వద్ద కార్యక్రమాలను నిలిపివేశారు. సైన్యం రేవు ప్రాంతంలో ప్రవేశించారు.

బౌఖాలి కొమిల్లా సిల్హెట్ జిల్లాలలో గెరిల్లాల దాడులలో 43 మంది పాక్ సైనికులు మరణించారని విమోచన దళాల కార్యాలయంనుంచి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పకీర్‌హాట్ కాశింపూర్‌వద్ద రైలు మార్గాన్ని ధ్వంసం చేశారు.

గెరిల్లా దాడులలో 11 మంది రజాకార్స్ మరణించారు.

జూలై 30 వ తేదీన ముక్తివాహిని గెరిల్లాలు సైన్యం శిబిరాలపై దాడిచేసి 60 మందిని హతమార్చారని అరణ్యంగా అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

ఒక ఎయిర్ ఫీపును ప్రేల్చివేయగా ఒక బెలూచి అధికారి మరణించారు.

పాకిస్తాన్ విధ్వంసాలు వివిధ ప్రదేశాలలో నెలకొల్పిన మందు పాతరలను సరిహద్దు భద్రతా దళాలు తమగొన్నవి.

త్రిపుర గ్రామంపై పాక్ సైన్యం కాల్పులు

త్రిపురలోని కొత్వాలి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఒక గ్రామంపై పాక్ సైనికులు కాల్పులు జరిపారు.

త్రిపురలో పొరక్షణ చర్యలను మరింత పటిష్టం చేశారు.

బౌద్ధమతం వున్న దేశాలలో ప్రచారానికి ప్రతినిధివర్గాన్ని పంపాలని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలుస్తున్నది. అయితే ఇట్టి ప్రతినిధి వర్గంతో వెళ్ళడానికి తూర్పు బెంగాల్‌లోని బౌద్ధమత గురువులు తిరస్కరించారని తెలుస్తున్నది

గంటకు పదివేల కిలో మీటర్ల వేగంతో ఎగిరే విమానం

న్యూఢిల్లీ, ఆగస్టు 22— అత్యంత వేగంగా వ్యయం చోదన శక్తితో విహరించగల ఒక కొత్తరకం విమానాన్ని రెండు వేల సంవత్సరం నాటికి తయారు చేయాలని సోవియెట్ విమాన నిపుణులు ఏర్పాటు చేస్తున్నారు.

ప్రపంచంలో ఏ మూలకూ వెళ్ళగలిగేలా, ఈ విమానానికి రెండుగంటలకంటే ఎక్కువ వ్యవధి పట్టదని విమానం డిజైనర్ ఒకరు చెప్పారు.

ఈ విమానం 30 వేల కిలోమీటర్ల ఎత్తున గంటకు పదివేల కిలోమీటర్ల వేగంతో పయనిస్తుంది. విమానం ప్రయాణం చేసేటప్పుడు విమానం వెలుపలిభాగం 500 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతకు గురిఅవుతుంది.

నిక్సన్ దంపతులు సెప్టెంబర్ 26వ తేదీన అలాస్కా పయనం

జపాన్ చక్రవర్తితో సమావేశానికి

గాన్‌జెమెంట్ (కాలిఫోర్నియా), ఆగస్టు 22 — తాను, తన పత్నియూ సెప్టెంబర్ 26వ తేదీన అలాస్కా వెళ్ళగలమని అమెరికా ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ మొన్న ప్రకటించారు జపాన్ చక్రవర్తి హిరోహితా దంపతులను కలుసుకొనడానికే తాము అలాస్కా వెడుతున్నట్టు ఆయన చెప్పారు.

ఇట్టి సమావేశం జరగడం చరిత్రలోనే ప్రథమం.

జపాన్ చక్రవర్తులెవరు ఎన్నడు అమెరికా సందర్శించలేదు. అమెరికా ప్రెసిడెంట్, జపాన్ చక్రవర్తి సమావేశం లోగడ ఎన్నడు జరగలేదు.

వచ్చే నెలలో బ్రెజ్నెవ్ యుగోస్లావియా పర్యటన

బెల్‌గ్రేడ్ ఆగస్టు 22— సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ వచ్చే నెలలో యుగోస్లావియా పర్యటించనున్నట్టు మొన్న ఇక్కడ సోవియెట్ దౌత్యవర్గం వారు చెప్పారు.

అయిన పర్యటన తేదీలను వారు చెప్పలేదు కాని సెప్టెంబర్ ఆఖరులో ఈ పర్యటన జరగవచ్చునని పేర్కొన్నారు.

వరద బీభత్సంలో ఉత్తరప్రదేశ్ : పొంగి పరవళ్ళు త్రొక్కుతున్న నదులు

లక్నో, ఆగస్టు 21— ఉత్తరప్రదేశ్‌లోని అనేక నదులు మరింతగా పొంగిపొరడంతో నేడు రాష్ట్రంలో వరద పరిస్థితి తీవ్ర రూపం దాల్చినట్టు ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

పొంగి పరవళ్ళు త్రొక్కుతున్న రామ్‌గంగానదివల్ల బిజ్నోర్ జిల్లాలోని గైల్ ఎటికట్టకు ప్రమాదం దాపురించింది.

డెహ్రాడూన్ జిల్లాలోని షిల్లా, జౌఖాన్, చింపలీ, స్వర్ణనదులు భారీవర్షాల మూలంగా పొంగిపొరుతున్నాయి. ఇప్పటికే వాటివల్ల అనేక ఇళ్ళుకూలి, కొట్టుకుపోయాయి.

పదివేల గ్రామాలకు వరద దెబ్బ

లక్నో, ఆగస్టు 21— ఉత్తరప్రదేశ్‌లోని 54 జిల్లాలలోను 44 జిల్లాలలో పదివేల గ్రామాలు వరద తాకిడికి గురియైనట్టు రెవిన్యూ మంత్రి శ్రీ ఉదిత్ నారాయణ్‌శర్మ నిన్న అసెంబ్లీలో చెప్పారు.

34 వేల ఇళ్ళు కూలిపోయాయని, 58 మంది మరణించారని కూడా ఆయనచెప్పారు.

వెయ్యి పశువులు వరదలలో కొట్టుకొనిపోయినట్టు కూడా ఆయన చెప్పారు.

సనితిలో చేరడానికి చైనా షరతు

అమెరికా రెండు చైనాల సూత్రానికి వైముఖ్యం

టోక్యో, ఆగస్టు 21— "రెండు చైనాల సూత్రంపై ఐక్యరాజ్య సమితిలో చైనా ప్రజారిపబ్లిక్ చేరదని, చైనా ప్రభుత్వం నిన్న ఒక ప్రకటనలో స్పష్టంచేసింది.

ఒకవైపున చైనా రిపబ్లిక్‌కు సమితిలో సభ్యత్వమివ్వాలని ప్రతిపాదిస్తున్న అమెరికన్ మెమొరాండంమరొకవైపున తైవాన్‌ను (కొమింటాంగ్ చైనా)సమితినుంచి బహిష్కరించరాదని కోరుతున్నదని, ఇది విస్పష్ట "రెండు చైనాల"ను ప్రభుత్వం సృష్టించే సూత్రం వెనకవున్న అవలు గుట్టు వెల్లడిస్తున్నదని, చైనాప్రభుత్వం విమర్శించింది.

ఈ ఎత్తుగడలను చైనా ప్రజలు, ప్రభుత్వమూ సహించజాలరని. వ్యతిరేకించగలరని ఆ ప్రకటనలో వుంది.

ఒరిస్సా ప్రభుత్వం పొదుపు చర్య

భువనేశ్వర్, ఆగస్టు 21— పొదుపు చర్య క్రింద మంత్రులు ఒక రోజు వేతనం వదులు కోడానికి ఒరిస్సా క్యాబినెట్ నేడు నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశానంతరం ఇక్కడ అధికార ప్రతినిధి ఒకరు ఈ విషయం ప్రకటించారు. బంగ్లాదేశ్‌నుంచి శరణార్థులు రాకవల్ల దేశంలో ఏర్పడిన తీవ్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ నిర్ణయాన్ని చేసినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

పంజాబ్ యూనివర్శిటీ భాషా విధానం

పాటియాలా, ఆగస్టు 21— విశ్వవిద్యాలయ భాషావిధానం మార్పుకు పంజాబ్ విశ్వవిద్యాలయ సెనెట్ నిన్న తన ఆమోదాన్ని తెలియజేసింది, సెనెట్ సమావేశం నిన్న సాయంత్రం ఇక్కడ జరిగింది.

సిండికేట్ సిఫారసు చేసిన కొత్త విధానం ఎక్కువగా గుజరాత్ పద్ధతి ప్రాతిపదికపై వుంది.

అండర్ గ్రాడ్యుయేట్స్ కోర్సులలో, బోధన భాషగాను, పరీక్షలలోను పంజాబీ భాష బోధన భాషగా కొనసాగుతుంది. అయితే, అనుబంధ కళాశాలలకు మూడు భాషలలో, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ దేనినైనా బోధన భాషగా నిర్ణయించుకొనే స్వేచ్ఛ ఉంటుంది.

కాంబోడియాకు ఆస్ట్రేలియా బియ్యం

కాన్‌బెరా, ఆగస్టు 21— బంగ్లాదేశ్‌నుంచి వచ్చిన కాంబోడియాకు 42 లక్షల రూపాయల విలువమేరకు బియ్యం సరఫరా చేయగలమని ఇండియాకు ఆస్ట్రేలియా సూచించినట్టు విదేశాంగ మంత్రి వైగెల్ బోమన్ నిన్న ప్రతినిధుల సభలో చెప్పారు.

ఒరిస్సా అసెంబ్లీకి ఉపఎన్నికలు

పోటీచేయడానికి ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ దాస్ నిర్ణయం

భువనేశ్వర్, ఆగస్టు 21— రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఉప ఎన్నికలో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ దాస్ పోటీ చేస్తారు.

శ్రీ దాస్ ఈ విషయాన్ని విలేకరులకు తెలియజేస్తూ రూర్కెలా నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

శ్రీ దాస్ సోమవారం నాడు తన నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారని భావిస్తున్నారు.

కౌన్సిల్‌కు కొత్త కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 21— కొత్త కాంగ్రెస్‌కుచెందిన శ్రీ సయ్యద్ అహ్మదుల్లా క్వాద్రి అసెంబ్లీ నియోజకవర్గంనుంచి నేడు రాష్ట్ర శాసనమండలికి పోటీ లేకుండా ఎన్నికయారు.

ఈయనకు తొలుత పోటీగా నామినేషన్ వేసిన ఏకైక ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ డి. ఎస్. రెడ్డి నేడు ఉపసంహరణకు ఆఖరి రోజున పోటీనుంచి విరమించుకున్నారు.

పూరి జిల్లాలో కలరావల్ల నలుగురి మృతి

పూరి, ఆగస్టు 22 — పూరి జిల్లా గుర్తుకిడి పోలీసు స్టేషన్ క్రింద గంగనాథ్‌పూర్ కడచిన నాలు రోజులలో కలరా తీవ్రంగా వున్నందువల్ల నలుగు మరణించినట్టు, 40 మంది ఆసుపత్రిలో చేరినట్లు తెలుస్తున్నది.

వ్యాధిప్రబలిన ప్రాంతానికి ఆరోగ్యశాఖ సిబ్బంది హడావుడిగావెళ్ళి వ్యాధి వ్యాపించకుండా చర్యలు గైకొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈ దిగువ పనికి ఎల్.ఎస్. కాంట్రాక్టు మీద సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు) తూర్పు సర్కిల్, అరండల్ పేట, 3వ లైను, గుంటూరు-2 వారిచే ది. 4-10-71 వరకు తీసుకొని, అదే రోజున 3-30 గం.లకు తెరవబడును.

వ. నెం.	వివరములు	దరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూలు అరేదు	పని గడువు
1.	గుంటూరు మంచినీటి పథకము ఇంప్రూమెంటు స్కీముకుగాను 14 480 టి. పి. యమ్ (65 826 యల్.పి.యమ్) మరియు 35 అడుగుల (10 668 మీటర్లు) హెడ్‌కు గాను- 1 యూనిట్ రావాటరీ సప్లయి చేయు సెంట్రిఫ్యూగల్ పంపునెట్లు, ఎక్విపుమెంటు, సక్షన్, డెలివరీపైపు కనెక్షనులతో సహా జాగ్రత్తమూడ హెడ్ వర్క్సుకి సప్లయి చేయుట, పంపుహౌసు నందు అమర్చుట. ఇన్సు చేయుట మొదలగు పనులకు	రు. 5,500/-	రు. 22-60 పోస్టుద్వారా లభ్యము	12 నెలలు
2.	టెండరు డాక్యుమెంటు దరఖాస్తులమీద ది. 18-9-71 తేదీనుండి సూపరింటెండింగ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు), తూర్పు సర్కిల్, అరండల్ పేట, 3వ లైను గుంటూరు వారిచండి పొందచ్చును. షెడ్యూలు ఖరీదు పైన చెప్పబడిన ప్రకారం తిరిగి ఇవ్వబడదు) ఏ నేషనలైజ్డ్ బ్యాంకు, రిజర్వ్ బ్యాంకులలోనైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు) గుంటూరు పి. డబ్ల్యు. III టి. ఆర్. అక్కౌంటు హెడ్డు క్రింద చెల్లించి సదరు ఎస్సారీ దలానులు దరఖాస్తులతో జతపరచి పంపవలె . పని అర్హత చెక్కులు డ్రాఫులు అంగీకరించబడవు. ది. 18-9-71 తేదీ తరువాత టెండరు షెడ్యూలుకుగా చేసిన దరఖాస్తులు సాధారణముగా పరిశీలించడం జరుగదు.			
3.	టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పంపబడుట దాని కారణముచే గాని, ఇతరత ఆలస్యములకు లేదా డాక్యుమెంటు దరఖాస్తుదారుకు సకాలములో చేరకపోయినందుకు డిపార్టుమెంటు బాధ్యతవహించదు. అందువల్ల టెండరు పెట్టదలచినవారు తమ దరఖాస్తులు తగినంత ముందుగా పంపవలెను.			
4	టెండరు డిపార్టుమెంటువారు సప్లయిచేసిన విస్తృత ఫారములలోనే దాఖలుచేయవలెను. వాటిపై సీలువేసిన కవరులో పెట్టి కవరు పైన పనిపేరు, టెండరు తెరచు తేదీ తెలుపుచూ "టెండరు" అని వ్రాసి పంపవలెను. మనీఆర్డర్లు, చెక్కులు, డ్రాఫులు దరావత్తు సొమ్ము క్రింద అంగీకరించబడవు దరావత్తు సొమ్ము క్రింద తగిన రూపమున చెల్లింపవలెను.			
5	పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు డిపార్టుమెంటు వద్ద ఇదివరకు రిజిష్టరుకాని టెండరు దారులు పనిని దరావత్తు (పబ్లిక్ హెల్తు) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి పి. డబ్ల్యు. III టి. ఆర్. అక్కౌంటు హెడ్డు క్రింద కట్టి తమ పేరు రిజిష్టరు చేయించుకొనవలెను			
6	డిపార్టు మెంటునోటీసులో నిర్ణయించబడిన షరతులకు, తృప్తికరముగా తృప్తికరముగా పనిచేయుటకు గాను పై సదుపరిచిన ధరావత్తు సొమ్ముకాక (1½% (మొత్తము పని విలువ మీద) తదుపరి ధరావత్తు సొమ్ముక్రింద సరియైనదిగా చెప్పబడిన టెండరుదారు వరుస బిల్లులందు మినహాయించి చేయబడును.			

టెండరుగాని, ఇన్సు టెండరుగాని తిరస్కరించుటకు టెండరు భాగంగా గాని, పూర్తిగా గాని అంగీకరించుటకు గుంటూరు సూపరింటెండింగ్ ఇంజనీరు వారికి హక్కు గలదు.

(సం) వి వెంటయ్య
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఈస్ సర్కిల్,
గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ, రహదార్లు, భవనములు శాఖ

చిట్ టెండరు నోటీసు నెం 12-L4-71-72

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు రహదార్లు, భవనములు శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారిచే సీలువేసిన టెండర్లు నమోదు చేయబడిన మొదటి, రెండవ, మరియు మూడవ తరగతులకు చెందిన మరియు పేరుపొందిన కంపెనీలవారి వద్దనుండి కోరబడుచున్నవి. టెండర్లు ది. 24-9-71 సాయంత్రం 3.00 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు 3.30 గంటలకు టెండర్లు తెరవబడును.

వ. నెం.	పని	పనిపేరు	డిపాజిట్ మొత్తము	టెండరు ఫారము వెల	పని పూర్తి కాలము
1.	విశాఖపట్టణమువద్ద నాన్ గెజిటెడ్ పోలీస్ సిబ్బందికి వసతి గృహములు నిర్మించుటకు (రెండవ విలువు)	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు భవనములు శాఖ, స్పెషల్ బిల్డింగ్స్, విశాఖపట్టణము	రూ. 13,100	రూ. 103

పల్లెలు బస్తీలు

గాంధీ జయంతి నాటికి హరిజన వాడలకు విద్యుచ్ఛక్తి

పశ్చిమ గోదావరి కలెక్టరు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాళ్ళపూడి, ఆగస్టు 22 — మొన్న ఇక్కడకు తొమ్మిది మైళ్ళ దూరంగల పెదేహంలో గోపాలపురం ఎంపాయతీ సమితి కార్యాలయంలో పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి మండలి సమావేశం జరిగినది.

కలెక్టరు శ్రీ గోవిందరాజన్ ప్రసంగిస్తూ రానున్న గాంధీజయంతి నాటికి జిల్లాలోని హరిజనవాడలకు విద్యుచ్ఛక్తిని ఏర్పాటు చేయాలనుని, దీనికి అయ్యే సొమ్మును పంచాయతీ సమితులు భరిస్తాయి అవసరమైతే ప్రభుత్వంవారు రెండు లక్షల రూపాయలను ఇవ్వగలరని చెప్పారు.

కొవ్వాడ కాల్వవలన 450 ఎకరాలకుఅదనంగా నీటిని ఎనిమిది లక్షల రూపాయల ఖర్చుతో ఎం. డి. చేయడానికి పిర్జియించారని కలెక్టరు అన్నారు.

సమావేశంలో సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి సర్వారాయుడు, జిల్లా ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ జి. రామారావు, జిల్లా వెటర్నరీ ఆఫీసరు డాక్టరు ఆర్. పాండురంగారావు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి, జిల్లాపరిషత్తు సెక్రటరీ శ్రీ కళావేంకటరావు, ఆర్. డి. ఓ శ్రీ ఆర్. కోదండరామిరెడ్డి, బి. డి. ఓ శ్రీ వై. వ్యాసకుమార్ వివిధాంశాలగురించి ప్రసంగించారు.

పెదేహంలో పాఠశాల భవనానికి శంకుస్థాపన

తాళ్ళపూడి, ఆగస్టు 22 — ఇక్కడకు నాలుగు మైళ్ళ దూరంగల పెదేహం గోపాలపురం సమితిప్రెసిడెంటు శ్రీ అల్లూరి సర్వారాయుడు ఇటీవల 15 వేల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలోగల హరిజన పేట, రెడ్డి పేటలకు మంచినీటి సరఫరా ఎత్తకాలను కూడా ఆయన ప్రారంభించారు.

పొన్నూరులో చెట్లు పెంపకం పథకం

ఉపన్యాసకుబ్బచే అమలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, ఆగస్టు 22 — గుంటూరు జిల్లా పొన్నూరు-నిడుబ్రోలు లయన్సక్లబ్బు ప్రవేశపెట్టిన "చెట్లు పెంపకం" పథకానికి మొన్న జిల్లా లయన్సు గవర్నరు శ్రీ ఎ. రంగారావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకాన్ని అనుసరించి కొబ్బరి చెట్లు, కూరగాయల మొక్కలను నిడుబ్రోలు హరిజనవాడలో నాటడం జరిగినది.

ఈ పథకం వలన సంవత్సరానికి రెండు వందల రూపాయల వరకు ఆదాయాన్ని పొందచ్చునని శ్రీ రంగారావు తెలిపారు.

క్లబ్ ప్రెసిడెంటు శ్రీ జి. శ్రీమన్నారాయణ సభకు అధ్యక్షతవహించారు. పొన్నూరు మునిసిపల్ కౌన్సిలర్ చైర్మన్ శ్రీ ఎస్. శ్రీనివాసరావు లయన్సు గవర్నరుకు స్వాగత ఉపన్యాసం చేశారు.

స్వర్గీయ పింగళి వేంకయ్య సతీమణికి సన్మానం

నర్సరావుపేటలో

నర్సరావుపేట, ఆగస్టు 21 — స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15 న నర్సరావుపేటలో స్థానిక యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన సభలో జాతీయ పతాక నిర్మాత స్వర్గీయ పింగళి వెంకయ్య సతీమణి శ్రీమతి లక్ష్మమ్మకు, ఆయన కుమారుడు శ్రీ పింగళి పరశురామయ్యకు పట్టణ యువజన కాంగ్రెస్ తరపున సన్మానం జరిగింది.

సభకు గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కాసు వెంకటరెడ్డి అధ్యక్షత వహిస్తూ, పింగళి వెంకయ్య కుటుంబం సహాయార్థం విరివిగా విరాళాలు ఇచ్చి కోడ్రుపచేసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సభలో జాతీయపతాకం, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. పాలిరెడ్డి మాట్లాడుతూ, స్వర్గీయ పింగళి వెంకయ్య కుటుంబ సభ్యులను సన్మానించడానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా ఒక సభ జరిపి, దానిలో వారికి సంస్థ తరపున ఉచితరీతిని సత్కరించడం జరుగుతుందని చెప్పారు. సభలో శ్రీయుతులు పి. ఎల్. సుందరరావు, పింగళి పరశురామయ్య ప్రభృతులు కూడ ప్రసంగించారు.

ఆంధ్రకేసరి శతజయంతి

వైభవంగా జరుపవలసిందిగా ఉత్సవసమితి అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22 — జాతీయసభ్యుడు, ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు శతజయంత్యుత్సవ కమిటీ అధ్యక్షులు అయిన శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యం పంతులుగారి స్మృతికి శ్రద్ధాంజలి అర్పిస్తూ, ఈ శతజయంతి ఉత్సవాలను తగినరీతిలో జరుపవలసినదిగా రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేకించి గ్రామ పంచాయతీలకు, స్వతంత్ర సేవాసంస్థలకు విజ్ఞప్తిచేశారు. సగటు జనసమితి విచ్చారు.

రాష్ట్రంలో 25.75 లక్షల ఎకరాలలో మాత్రమే సాగు

సిరిసిల్ల సభలో ముఖ్యమంత్రి వెల్లడి

కోటి రూకల నష్టంతో చౌక డిపోలను ప్రారంభిస్తున్నట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) వేములవాడ, ఆగ... 22—

ఆంధ్రప్రదేశ్‌లో 75 లక్షల ఎకరాల మాగాణిలో కేవలం 25 లక్షల ఎకరాలలో మాత్రమే ఈ యేడు నాట్లుపడినాయని, 160 లక్షల ఎకరాల మెట్టకు 75 వేల ఎకరాలు మాత్రమే సాగయినదని, రాష్ట్రం ఎంత దుర్భిక్షస్థితిని ఎదుర్కొంటున్నదో దీనివల్ల విశదమవుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న కరీంనగరం జిల్లా సిరిసిల్ల బహిరంగసభలో విశదీకరించారు.

కేవలం ప్రభుత్వం మాత్రమే ఈపరిస్థితిని ఎదుర్కొలేదని, అధికారులు ప్రజలు ఇందుకు సహకరించవలెనని ఆయన విజ్ఞప్తి చేశారు.

కోటి రూపాయల పైచిలుకు నష్టంతో అయినా ప్రభుత్వం రాష్ట్రమంతటా చౌక దియ్యం డిపోలను ప్రారంభిస్తున్నదని ముఖ్యమంత్రి చెబుతూ కేంద్రప్రభుత్వంనుంచి అవసరమైన మేరకు సహాయం లభించగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

రాష్ట్రాన్ని రెండుగాచీల్చి తెలుగు ప్రజలను వేరుచేసే ప్రయత్నాలను విడనాడవలెనని శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు.

తనకు పదవిమీద ఆశలేదని కోరుకుంటే ఇంకన్న మెరుగైన పదవే లభించగలదని ఆయన చెప్పారు.

సభలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ జూనియర్ కాలేజీలలో విద్యార్థినీ, విద్యార్థుల వృత్తి విద్యల కోర్సులను ప్రారంభించే ఉద్దేశం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు.

రాష్ట్రంలోని 170 జూనియర్ కాలేజీలలో దేనికి కూడా డిగ్రీ కళాశాలలుగా మార్చే ఉద్దేశం వ్యక్తిగతంగా తమకు లేదని, ఎటా వందలాది మంది విద్యాధికులను ఉత్పత్తి చేసి నిరుద్యోగులుగా తయారు చేసి దేశంపై వదిలివేసే వారు నక్సలైట్లుగా మారి సంఘ విద్రోహులుగా తయారవుతున్నారని అయన ఉపమర్శించారు

పోచంపాడు ప్రాజెక్టువలన ప్రయోజనం లేదని అంటున్నారు నిమ్మనిలి ప్రాజెక్టు వంటి ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్ట వందలాది రైతులకు ప్రయోజనం చేకూర్చవలెనని శ్రీ నరసింహారావు చెప్పారు.

సిరిసిల్ల పంచాయతీ సర్పంచ్ శ్రీ రుద్రశంకరయ్య తొలుత స్వాగత వ్యాసం ఇస్తూ సిరిసిల్ల జూనియర్ కాలేజీని డిగ్రీ కాలేజీగా చేయవలెనని, తంగెళ్ళపల్లి వాగు మీద వంతెనను నిర్మించవలెనని అభ్యర్థించారు.

శాసనసభ్యులు శ్రీ జి. భూపతి మాట్లాడుతూ హరిజన, గిరిజనులకు ప్రభుత్వం గృహవసతిని కల్పిస్తున్నట్లు ప్రకటిస్తున్నదే కాని, ఇంతవరకు ఈ తాలూకాలో ఆపథకం కింద ఒక్క గృహమైనా నిర్మించలేదని, ప్రభుత్వాధికారులు అవసరమైన సహకారం, తగు సహాయం అందించడంలేదని ఆరోపించారు.

సిరిసిల్ల చేనేత వస్త్రోత్పత్తి సంఘం కార్యదర్శి శ్రీ కొండా శంకర్ సహకార బ్యాంకులలో చేనేత కార్మికులకు కూడా ప్రాతినిధ్యం కల్పించవలెనని, ఇండస్ట్రియల్ బ్యాంకులను చాల ఏర్పరచవలెనని అభ్యర్థించారు.

సిరిసిల్ల సమితి అధ్యక్షులు శ్రీ వెంకటరెడ్డి తాలూకాలో మున్నెన్నడూ లేనంతగా కరవు పరిస్థితులు ఏర్పడినాయని, ప్రభుత్వం తక్షిణ సహాయం ఏర్పరచవలెనని విజ్ఞప్తి చేశారు.

సిరిసిల్ల విద్యుచ్ఛక్తి సంఘానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ నుంచి సామగ్రి అందడం జాప్యం కావడంవల్ల అభివృద్ధి కుంటుపడుతున్నదని, తక్షణమే సామాగ్రిని సంపడానికి ముఖ్యమంత్రి ఒత్తిడి చేయవలెనని కూడా ఆయన కోరారు.

పి. సి. సి. సభ్యులు శ్రీ అన్నం రాజిరెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వం తక్షణమే ఎరువు గ్రాసాన్ని సరఫరా చేయకపోతే ఈ తాలూకాలో వందలాది ఎకరులు దనిపోగలవని వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి ప్రసంగిస్తూ అధికార కాంగ్రెసు అభ్యుదయ విధానాలకు ప్రజలు తమ ప్రగాఢమైన విశ్వాసాన్ని ప్రకటిస్తూ బ్రహ్మాండమైన విజయాన్ని సాధించిపెట్టారని అన్నారు.

సభలో శ్రీరామగోపాలరెడ్డి, వేములవాడ సమితి అధ్యక్షులు శ్రీ భగవంతరావు, శ్రీజగపతిరావు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

ముఖ్యమంత్రి రాకకు నిరసనగా తాలూకా ప్రజాసమితివారు నల్లజెండాల ప్రదర్శన జరిపారు.

హరిజనులకు ఇండ్ల స్థలాలు

ఒంగోలు, ఆగస్టు 22 — జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ఇటీవల చదంవాడ, కరవది, చెరువుకొమ్ముపాలెం హరిజనులకు కలసి మొత్తం 86 మందికి ఇండ్ల స్థలాలు, అంజనటూమాలకు పట్టాలను పంచిపెట్టారు.

పొదిలి క్రిస్టియన్ హాస్పిటల్ వారికి పెద్దుగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేసినందుకు అయిదు వందల రూపాయల బహుమతి విచ్చారు.

'ప్రతిభావంతుడైన ప్రజాకవి జాషువ'

ఆళ్ళగడ్డ సభలో ప్రసుతి

ఆళ్ళగడ్డ, ఆగస్టు 22 — స్థానిక ఉన్నత పాఠశాల సారస్వత సంఘం ప్రారంభ సమావేశం ఇటీవల జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. రంగయ్య ఎరిదయం చేశారు. శ్రీ ఎం. శివరామరాజు ఆళువుగా వద్యాలలో స్వాగతం పలికారు.

ఆళ్ళగడ్డ పంచాయతీ సమితి అధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. పి. తిమ్మారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ సమాజంలో కవుల స్థానాన్ని వివరించారు.

సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. వి సుబ్బారెడ్డి, జూనియర్ కాలేజి అధ్యక్షులు శ్రీ డి. ఎస్. పుల్లయ్యశర్మ సారస్వత సమావేశం ప్రాముఖ్యాన్ని వివరించారు.

"అవధాని సార్వభౌమ" శ్రీ పి. వి. సుబ్బన్న శతావధాని జాషువా కవిత్వం గురించి ప్రసంగిస్తూ "శ్రీ జాషువ ప్రతిభావంతుడైన ప్రజాకవి" అని సోదాహరణంగా వివరించారు.

శ్రీ బి. పుల్లారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసినది.

కోరుకొండ

కోరుకొండ ఆగస్టు 22 — స్థానిక శ్రీ అతిథి సత్యనారాయణమూర్తి జిల్లా పరిషదున్నత పాఠశాలలో హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ జె. వి. సుబ్బారావు అధ్యక్షతన మొన్న ఇక్కడి హరిజన, హరిజన క్రైస్తవవంశాలవారు శ్రీ గుర్రం జాషువా స్మారక సభను జరిపించారు. సభను హరిజన క్రైస్తవ వంశాల అధ్యక్షులు శ్రీ ఎస్. జాషువా ప్రారంభించారు.

సభలో శ్రీ శ్రీపాద వెంకట సోమయాజులు కూడా మాట్లాడిన పిదప సంఘం సెక్రటరీ శ్రీ బి. వీరాస్వామి వందన సమర్పణం చేశారు.

స్వగ్రామంలో స్మారక సభ

వినుకొండ, ఆగస్టు 22 — శ్రీ గుర్రం జాషువాకవి జన్మస్థలమైన గుంటూరు జిల్లా వినుకొండలో ఆది ఆంధ్ర సమాజ్య. ఆది ఆంధ్ర క్రైస్తవ సమాజ్య వారి ఆధ్వర్యాన ఎ. బి. ఎం. స్కూల్ ఆవరణంలో మొన్న సంతాప సభ జరిగినది. సభకు వినుకొండ పంచాయతీ సమితి ప్రెసిడెంట్ శ్రీ కందర్ల ఆది శేషయ్య అధ్యక్షత వహించారు.

సభలో సర్వశ్రీపులుపుల వెంకట శివయ్య కృపానందం, సామ్యూల్, కందర్ల పాండురంగశర్మ, టి.ఎస్.ఆర్. ఆంజనేయులు, జి. యస్ ఆర్.ఆంజనేయగుప్త, గజ్జెలకామ్యూల్ బి. బి. టి. నాగేశ్వరరావు, వై.ఎస్. ప్రసాదు, బోడెపూడి వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులు ఉపన్యసించారు.

శ్రీ ఎస్. మాలవ్య వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసినది.

గిరిపురం

విజయవాడ, ఆగస్టు 22 — ఇక్కడి గిరిపురంలో మొన్న డాక్టరు బి. ఆర్. అంబేద్కరు మెమోరియల్ స్కూలీవారు శ్రీ సోకగుడి సుదర్శనం అధ్యక్షతన సమావేశమై "కళాప్రపూర్ణ" శ్రీ గుర్రం జాషువ మృతికి తమ తీవ్రమైన సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానించారు.

కార్యదర్శి మునిసిపల్ కౌన్సిలరు శ్రీ మరకనపల్లి శిఖామణి వందన సమర్పణం చేశారు.

మహాత్మా గాంధి హరిజన కాలనీ

దూబచర్లలో జిల్లా కలెక్టర్‌చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఆగస్టు 21 — ఇక్కడికి 15 మైళ్ళ దూరాన వున్న దూబచర్ల గ్రామంలోని మహాత్మాగాంధి హరిజన కాలనీకి పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ ఈ నెల 15 న ప్రారంభోత్సవం చేశారు

ఈ సందర్భంలో జరిగిన సభలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ మాట్లాడుతూ హరిజన కాలనీకి విద్యుచ్ఛక్తి మంచినీటి సరఫరా సౌకర్యాలు కల్పించడానికి వెంటనే అంచనాలు తయారుచేసి పంపవలసిందని సమితి బి. డి. ఓ. ను కోరారు నల్లజర్ల సమితి అధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాసరావు కాలనీకి సంబంధించిన వివేచికను సమర్పిస్తూ ఈ కాలనీలో 75 ఇళ్ళు నిర్మించినట్లు తెలిపారు. సమితి ప్రాంతంలో కరవు పనులు ప్రారంభించడానికి 10 లక్షల మంజూరు చేయాలని కోరారు.

సభకు తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు శ్రీ వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. సభలో పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎ. బాపిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది పంచాయతీ సమితులు వర్షాభావంవల్ల తలెత్తిన దుర్భిక్ష పరిస్థితుల గురించి ప్రస్తావించి, పరిస్థితులను మెరుగు పరచడానికి సహాయకకార్యక్రమాలు ప్రారంభించడానికి 50 లక్షల రూపాయలు అవసరమై వున్నాయన్నారు.

తర్వాత కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్, అనంతపల్లిలోని మహిళా మండలి భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన అనంతపల్లిలోని 16 మంది హరిజనులకు పంచిపెట్టారు.

అనంతపల్లిలో జరిగిన సభలో శ్రీమతి ఎస్. సుమతీబాయి శ్రీయుతులు ఎ. కృష్ణారావు, కె శ్రీనివాసరావు ప్రభృతులు ప్రసంగించారు.

జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ భవన నిర్మాణం

సంఘ కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఆగస్టు 22 — పశ్చిమ గోదావరిజిల్లా బియ్యం మిల్లర్ల యజమానుల సంఘం 5 లక్షల రూపాయల అంచనా ఖర్చుతో సంఘ కార్యాలయ భవనం నిర్మించడానికి ఇక్కడి రైల్వే సమీపాన స్థలాన్ని జరీదు చేసినట్లు జిల్లా మిల్లర్ల సంఘ కార్యదర్శి శ్రీ బి. హెచ్. రామచంద్రరాజు తెలియచేశారు. మిల్లర్ల అసోసియేషన్ భవనంలో కొంత భాగాన్ని సభలు, సమావేశాలకు, సాంస్కృతిక కార్యక్రమాలకోసం వినియోగించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

టైప్, షార్టుహ్యాండ్ పోటీ పరీక్ష విజేతలకు బహుమతి ప్రదానం

విజయవాడలో

విజయవాడ, ఆగస్టు 21 — విజయవాడ కమ్మర్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఇటీవల ఇక్కడ జరిగిన టైప్ రైటింగ్ షార్టుహ్యాండ్ పోటీ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఈ నెల 15 న బహుమతి ప్రదానం జరిగింది.

ఈ సందర్భంలో స్థానిక రామమోహన లైబ్రరీ హాలులో జరిగిన సభకు "ఆంధ్రప్రభ" ఎడిటర్ శ్రీ ఎండి తారాద్యుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ ములుగు రామారావుకు సంఘసభ్యుల తరపున సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ పిడుమోలు గోపాలరావు, శ్రీ రామారావుకు నూతన వస్త్రాలను, బంగారు ఉంగరాన్ని సమర్పించారు. శ్రీ జి. వి రాఘవాచార్యులు, శ్రీ వై చిరంజీవరావు, శ్రీ పి. సత్యనారాయణ, శ్రీ పింగళి (గుంటూరు). శ్రీ ఎస్. గోపాలరావు, శ్రీ ములుగు రామారావు ప్రతిభా విశేషాలను, ఆయన టైప్‌రైటింగ్, షార్టుహ్యాండ్ ఇన్‌స్ట్రక్టర్‌గా చేసిన కృషిని వివరించి ఆయనకు కృతజ్ఞతాంజలి అందచేశారు.

విజయవాడ కమ్మర్షియల్ ఇన్‌స్టిట్యూట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ వందనసమర్పణ చేశారు.

యువకులలో అభ్యుదయదృష్టి

గొల్లప్రోలు సభలో తూర్పు గోదావరి కలెక్టర్ వివరణ

కాకినాడ, ఆగస్టు 21 — వృద్ధతరం మూఢ నమ్మకాలతో సంప్రదాయపుచుట్టున్న స్థితిలో చంద్రమండలంపై మానవుడు కాలూనుతున్నాడని, తమక యువతరం నూతన ఉత్తేజంతో ముందుకు వచ్చి శాస్త్రీయ దృక్పథంతో అభ్యుదయ పంథాలో సమాజాన్ని నడిపించడానికి ముందుకు రావాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ మాల కొండయ్య ఇటీవల గొల్లప్రోలు రైతులకు గ్రామ లెక్కల శిక్షణను ప్రారంభిస్తూ సూచించారు.

శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ సభకు శాసనసభ్యుడు శ్రీ కె. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

భీమవరం : స్థానిక భారత సోవియట్ సాంస్కృతిక సంఘం వారి గ్రంథాలయ ప్రారంభోత్సవం ఇటీవల జరిగినది. సభకు శ్రీ జి. హనుమంతరావు అధ్యక్షత వహించారు గ్రంథాలయానికి శ్రీ ఎస్. అంజనేయులు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వి వెంకటేశ్వరరావు తమ సోవియట్ పర్యటన నానుభవాలను వివరించారు.

* * *

స్థానిక ఆర్య వైశ్య సంఘం భవనంలో మొన్న పిలింఫాన్సు వారు పాటల పోటీలను ఏర్పాటు చేశారు పోటీలో ప్రథమ బహుమతి వి. రంగనాయకమ్మకు ద్వితీయ బహుమతి ఎస్. భాస్కరరావుకి, తృతీయ బహుమతి కె నరసింహరాజుకు లభించాయి. మెరిట్ బహుమతిని శ్రీ ఇ. సూర్యనారాయణమూర్తికి ఇచ్చారు సభలో బహుమతి ప్రదానం చేస్తూ శ్రీ తుమ్మపాటి కుటుంబరావు సంఘంలో చాలా బాగా పాడుగలిగే వారు వున్నారని. వారికి అవకాశాలను ఇచ్చి వారికి తీసికొనిరావలెనని అన్నారు.

పెదాపురం : తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం పంచాయతీ సమితికి చెందిన భూపాలపట్నంలో పొట్టికాపాలు పథకంక్రింద నిర్వహిస్తున్న "మత్స్య ఆహార కేంద్ర"కి మొన్న బి. డి. ఓ. శ్రీ నిదిరెడ్డి రామచంద్రరావు ప్రారంభోత్సవం చేశారు.

పాచిపెంట : గిరిజనాభ్యుదయ సమితి సర్వసభ్య సమావేశం శ్రీ డి. సూరిదొర అధ్యక్షతన ఇటీవల జరిగినది. పాచిపెంటలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని నెలకొల్పడానికి పాచిపెంటలో వున్న సమితి డిస్పెన్సరీని కుదుకుట్టి గ్రామానికి మార్చడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు బి. డి. ఓ. శ్రీ కె వి. రమణారావు సభ్యులకు వివరాలను వివేదించారు.

బందరు: స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శ్రీ 'హరి' అధ్యక్షతన ఇటీవల సాహిత్య సభ జరిగినది. జాషువా కవితారీతులను వివరిస్తూ శ్రీయుతులు జి. సత్యనారాయణ, చిట్టూరి రామకృష్ణారావు, అద్దేపల్లి రామమోహనరావు ప్రసంగించారు. శ్రీ జోషి శ్మశాన వాటికలో నిర్మించిన పద్యాల పది వారు కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ కె వి. రమణమూర్తి వందన సమర్పణం కావించారు.

ఇలెందు ఖమ్మం జిల్లా ఇలెందు సమితికి చెందిన కారేపల్లిలో ఇటీవల ఇలెందు మండల వికాశాధికారి శ్రీ గులాం సందాని నూతనంగా విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు వ్యాఖ్యాత లక్ష్మీనరసింహారావు, కె. అంజనేయులు ఇతర ప్రభృతులు ప్రసంగించారు.

జగయ్యపేట : హైదరాబాద్ సంచార వ్యక్తి చికిత్సాలయ సంచాలికిత్సాలయానికి ఇటీవల ఇక్కడి శ్రీ రాజా రంగారావు పోషల్ క్లబ్బులో జగ్గయ్యపేట ఎంపాయతీ సర్పంచ్ శ్రీ సామినేని విశ్వనాథం ప్రారంభోత్సవం చేశారు దాకరు పెండ్యాల పుండరీకాంతిరావు, శ్రీ దూళిపాళ సీతారామశాస్త్రి వ్యక్తి చికిత్సాలయం గురించి ఉపన్యసించారు

తణుకు : పట్టణ హోటల్ యజమానుల సంఘం వారు ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకొన్నారు అధ్యక్షులు: శ్రీ కోదూరి రామారావు, కార్యదర్శి శ్రీ జి సూర్యారావు. కోశాధికారి: శ్రీ ఎం శేషాచలం.

మాడుగుల : ఇటీవల ఇక్కడి పంచాయతీ సమితి అప్పర్ ప్రయిమరీ స్కూల్‌లో హయ్యర్ గ్రేడ్ టీచరుగా పనిచేసి రిటైర్ అయిన శ్రీ భమిడిపాటి గౌరీశ్వరస్వామికి పీఠ్కోలు సభ జరిగినది. శ్రీ పుట్టా రామారావు అధ్యక్షత వహించారు ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. ఎం. ఎస్. సత్యనారాయణ శ్రీ గౌరీశ్వరస్వామిని సన్మానించారు శ్రీ ఎ. వి. మూర్తి, శ్రీ ఎస్.ఎ. సుబ్బయ్య ఆయన సేవలను కొనియాడారు.

హుజూరాబాద్ : కరీంనగరం జిల్లా హుజూరాబాద్ సివిల్ ఆసుపత్రిలో మినీ ట్యూబెక్టమి శిబిరాన్ని ఏర్పాటుచేసి, డాక్టరు సర్ ఎరాజ్‌ఖాన్ పర్యవేక్షణలో డాక్టరు శ్రీ బి. లక్ష్మి ఆధ్వర్యాన డాక్టరు, డాక్టర్ సుభాష్ చంద్రరెడ్డి, ప్రకాశరావు డాక్టరు ప్రభాకర్. డాక్టరు శ్రీ కల్పనాదేవి సహాయంతో 55 ట్యూబెక్టమి ఆపరేషన్లు విజయవంతంగా జరిపారు.

నరసాపురం : పాంకొల్లుకు చెందిన కమర్షియల్ టాక్స్‌ఆఫీసరు శ్రీ జె. గణపతిశాస్త్రి బదిలీఅయిన సందర్భంగా ఆయనకు వీడ్కోలు, ఆయనస్థానానికి వచ్చిన శ్రీ జె. అమ్మలయ్యకు స్వాగతం సభ నరసాపురం, మొగల్తూరు రైతుమిల్లు ఆధ్వర్యాన ఇక్కడి పైలుపేట మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో జరిగినది. సభకు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చెడుకూరి లక్ష్మణరావు అధ్యక్షతవహించారు. స్థానిక తహసీల్దార్ శ్రీ సి కృష్ణారావు, అసిస్టెంటు గ్రేడింగ్ సర్టిఫికేట్ ఆఫీసరు శ్రీ సింహాచలం, శ్రీ గాదె రామం ఈ సందర్భంగా ప్రసంగించారు.

మధిర : పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం శ్రీ బసవరాజు మధుసూదనరావు అధ్యక్షతన మొన్న జరిగినది. సమావేశంలో స్టేట్ ఫారెస్ట్ అఫ్ పంచాయతీ రాజ్ సభ్యులు శ్రీ కె. కోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సమితి సభ్యులు శ్రీ కొలిపాక బాబూరావు కుటుంబానికి పాసుపూతిని చెప్పారు.

తాళ్ళపూడి : పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకా ప్రథమ కాలివాహన మహాసభ ఇటీవల లింగపాలెంలో శ్రీ దేవగుప్తాలు సత్యలింగం వడయార్ అధ్యక్షతన జరిగినది. సభను శ్రీ దంగేటి వెంకటరమణ ప్రారంభించారు. సభలో రాష్ట్ర సంఘం జాయింటు సెక్రటరీ శ్రీ కొలకలూరి వెంకటేశ్వరరావు. శ్రీ డి. శ్రీనాథరత్న శిల్పి వడయార్ ప్రసంగించారు. శ్రీ పెదపూటి సాంబమూర్తి వందన సమర్పణం కావించారు.

కొయ్యలగూడెం : ఇక్కడి ప్రభుత్వం ఆసుపత్రిలోని గోపాలపురం బదిలీ అయిన సందర్భంగా డాక్టరు జి జె. నారాయణరావుకు ఇటీవల వీడ్కోలు ఇచ్చారు శ్రీ పి.వి రంగారావు అధ్యక్షతన సభ జరిగినది. డాక్టరు ఎ జె. రామకృష్ణ స్వాగతం పలికారు. సభలో శ్రీ అప్పెద్ది శేషయ్యశర్మ, డాక్టరు తాటికి వెంకటరత్నం, శ్రీ భాస్కరరావు శ్రీ రామేశ్వరరావు డాక్టర్ నారాయణరావు గుణగణాలను ప్రశంసించారు.

విజయనగరం : స్థానిక పురపాలక సంఘం సమావేశం మొన్న వైస్ ఛైర్మన్ శ్రీ అప్పసా అప్పునాయుడు అధ్యక్షతన జరిగినది. శ్రీ కొణతాల అప్పారావును, శ్రీ సురభి కాశీ జగన్నాథరావును కౌన్సిలర్లను, ఎయింట్ మెంబ్రు కాంట్రాక్టు కమిటీల సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

రాజమండ్రి : మొన్న ఇక్కడి ఆంధ్ర కేసరి యువజన సమితి కార్యాలయంలో శ్రీ సదీపబాబు అధ్యక్షతన విశాఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు సమావేశమై జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, జనరల్ ఇన్సూరెన్స్ ఉద్యోగుల సాధక బాధికాలను చర్చించి, తగు చర్యను తీసికొనే నిమిత్తం "ఆంధ్రప్రదేశ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ యూనియన్"ను విజయవాడలో స్థాపించి రిజిస్టరు చేయడానికి నిర్ణయించారు.

గుంటూరు : మొన్న స్థానిక జాతీయర్ ఛాంబర్ వారు ఏర్పాటు చేసిన "సింపోసియం ఆన్ జర్నలిజం" సభలో శ్రీ బొడుపల్లి సోమయాజులు, శ్రీ జి. కుటుంబరావు శ్రీ కోదాటి నారాయణరావు ఉపన్యసించారు సభకు జాతీయర్ ఛాంబర్ ప్రెసిడెంటు శ్రీ ఆర్. వి. ఎస్. సుబ్బారావు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ మధు ఆర్. కె. స్వాగతం పలికారు సభకు శ్రీ తుమ్మపాటి కుటుంబరావు మోడరేటరుగా వ్యవహరించారు. శ్రీ కె. రామచంద్రరావు వందన సమర్పణతో సభ ముగిసినది.

చెరుకుపల్లి : రేపల్లె తాలూకా చెరుకుపల్లి పి.ఎస్ జె.బి. స్కూల్‌లో ఇటీవల పల్లెపట్ల పంచాయతీ

భారత జట్టుచే ఏడు వికెట్లకు 234 పరుగులు

ఓవల్ టెస్ట్‌లో సోల్కార్, ఇంజనీర్‌ల ప్రతిభ

లండన్, ఆగస్టు 22—

ఓవల్ క్రికెట్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న మూడవ టెస్ట్ మ్యాచ్‌లో నిన్న మూడవ రోజు ఆట ఆఖరుకు భారత జట్టు ఏడు వికెట్లకు 234 పరుగులు చేసింది.

ఇంగ్లండ్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 355 పరుగులు చేశారు. వర్షం వల్ల ఆటకు రెండవ రోజున అంతరాయం కలిగింది.

ఆల్ రౌండర్ ఏక్‌నాథ్ సోల్కార్, వికెట్ కీపర్ ఇంజనీర్ కలిసి భారత్‌జట్టును కొద్ది పరుగులకే అవుట్ కాకుండా కాపాడగలిగారు. వీరు ఇరువురు కలిసి ఆరవ వికెట్టుకు 113 నిమిషాలలో 97 పరుగులు చేశారు.

అయితే వీరిరువురు కూడా నిన్న ఆట ముగియడానికి 15 నిమిషాల వ్యవధిలో అవుటవడంతో మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత సంపాదించడానికి ఇంకా 121 పరుగులు చేయవలసిన భారత జట్టు పరిస్థితి ఇరుకున పడింది.

అంతకుముందు 21 పరుగులకే ఓపెనింగ్ బ్యాట్సుమెన్ అశోక్ మన్‌కడ్, గవాస్కర్‌లను కోల్పోయిన భారత జట్టును అజిత్ వాడేకర్, సర్దేశాయి కలిసి కాపాడారు. వీరిరువురు రెండవ వికెట్టుకు 93 పరుగులు చేశారు.

అయితే ఒక దశలో ఇంగ్లండ్ లెఫ్ట్ ఆర్థడాక్స్ స్పిన్ బౌలింగ్‌తో 23 బాల్స్ వ్యవధిలో సర్దేశాయి, విశ్వనాథ్, వాడేకర్‌లను అవుట్ చేశారు.

ఇండియా స్కోరు రెండు వికెట్లకు 114 పరుగులనుంచి అయిదు వికెట్లకు 125 పరుగులు అయింది. అయితే ఈ దశలో కష్టదశలో అవస్థాపడుతువున్నవలె ఆడుతున్న సోల్కార్, వేగంగా పరుగులుచేసే ఇంజనీర్ కలిసి భారత జట్టును కొంతవరకు సురక్షిత దశకు చేర్చగలిగారు.

సోల్కార్ 44 పరుగులు చేసి డిఅలివరా బౌలింగ్‌లో అవుట్ కాగా, ఇంజనీర్ 59 పరుగులుచేసి, టాన్‌స్లో బౌలింగ్‌లో వికెట్టు కోల్పోయాడు.

అంతకు ముందు రాత్రి కురిసిన వర్షం వల్ల ఆట 15 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభించారు.

ఆలోక్ మన్‌కడ్‌ను టైగ్రస్ గవాస్కర్‌ను స్టోన్ అవుట్ చేశారు.

అయితే తరువాత వచ్చిన వాడేకర్ 48 పరుగులు; సర్దేశాయి 54 పరుగులు చేశారు.

స్కోరు వివరాలు:

ఇంగ్లండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్ 355. ఇండియా మొదటి ఇన్నింగ్స్ గవాస్కర్. బి. స్టోన్ 6, మన్‌కడ్, బి. టైగ్రస్ 10, వాడేకర్, సి. హాటన్, బి. ఇల్లింగ్‌వర్త్ 48, సర్దేశాయి బి ఇల్లింగ్ వర్త్ 54, విశ్వనాథ్ బి. ఇల్లింగ్ వర్త్ 0 సోల్కార్ సి. ఫ్రెథర్, బి. డి. అలివరా 44, ఇంజనీర్ సి. ఇల్లింగ్‌వర్త్ బి. స్టోన్ 59, అబిద్ అలీ (నాటౌట్) 3 వెంకటరాఘవన్ (నాటౌట్) 3 ఎక్స్ట్రా 5 8 మొత్తం ఏడు వికెట్లకు 234. వికెట్ల పతనం: 1/17, 2/21, 3/114, 4/118, 5/125, 6/222, 7/230.

బౌలింగ్ వివరాలు: స్టోన్ 13-4-55-2 డి. అలివరా 7-5-5-7. టైగ్రస్ 13-2-39-1. ఇల్లింగ్‌వర్త్ 27-9-49-3.

మెక్సికో ఫుట్‌బాల్ పోటీలలో బర్మా గెలుపు

కౌలాలంపూర్, ఆగస్టు 22— మెక్సికో ఫుట్‌బాల్ పోటీలలో బర్మా జట్టు ఛాంపియన్‌షిప్ సాధించి టుంకు అబ్దుల్ రహమాన్ ట్రోఫీని సంపాదించింది.

నిన్న జరిగిన ఫైనల్స్ మ్యాచిలో బర్మా జట్టు ఇండోనీసియా జట్టును ఒకే ఒక గోలుతో ఓడించింది. ఈ గోల్‌ను 23 వ నిమిషంలో హలాటీ చేశాడు.

ఆసియా బ్యాడ్మింటన్ పోటీలు

జకార్తా ఆగస్టు 22— మలేసియా కు చెందిన టాన్ బక్ మాంగ్ ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.

ఇతడు ఫైనల్ మ్యాచిలో జపాన్ కు చెందిన జుంజిహరాన్‌ను 15.5, 15.10 స్కోరుతో ఓడించాడు.

ఒంగోలులో ఆటల పోటీలు

ఒంగోలు, ఆగస్టు 22— ఇటీవల ఇక్కడి ఆర్. టి. సి. డిపో క్లబ్బువారు డిపో మేనేజరు శ్రీ పి. భాస్కరరావు, శ్రీ మదన్, శ్రీ చెంగల్రాయుడు అధ్యక్షతన ఆర్.టి.సి గ్రౌండ్స్‌లో ఆటలపోటీలను నిర్వహించారు. గెలుపొందినవారికి డిపో మేనేజరు బహుమతులు పంచారు.

Tenby Pilot

ఆంధ్రప్రదేశ్‌లో 40 సంవత్సరాలకు పైగా ప్రసిద్ధి చెంది వున్నది. టెంబీవారి పర్సెస్ మరియు ఫ్లస్ ఎలక్ట్రికల్ అక్సెసరీస్ సర్వీసులు, మన్నికకు, ఆధారపడుటకు సరియైనవి.

టెంబీ ఇండియా డీలర్లను సంప్రతించండి.

పార్వతీపురం ప్రాంతాలలో నక్సలైట్ల అలజడి

శ్రీకాకుళం పోలీసు అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయనగరం, ఆగస్టు 22— శ్రీకాకుళం జిల్లాలో పార్వతీపురం, పాంకొండ మొదలైన ఏజెన్సీ ప్రాంతాలలో నక్సలైట్లు తిరిగి విజృంభిస్తున్నట్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ డి. వి. ఎల్. ఎన్. రామకృష్ణారావు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

1968 లో మొదలైన సాయుధ నిస్తబ్దం 1970 ప్రాంతాలకు పూర్తిగా అణచివేయబడ్డది. 1968 వ సంవత్సరంలో నక్సలైట్లు 11 బందిపోటు దొంగతనాలు, 1969 లో 40 బందిపోటుదొంగతనాలు, 28 హత్యలు, 1970 లో 15 హత్యలు, 2 బందిపోటు దొంగతనాలు చేశారని శ్రీ రామకృష్ణారావు వెల్లడిచేశారు.

1970 జూలైలో నక్సలైట్ ఉద్యమనాయకులు వెంపడపు సత్యనారాయణ, ఆదిభట్ల కైలాసం, దేవినేని మల్లికార్జునరావు పోలీసులతో జరిగిన సాయుధ సంఘర్షణలో మరణించినట్లు యస్. పి. తెలిపారు.

ఈ సంవత్సరం జనవరి, మార్చి నెలలో జరిగిన హత్యల తరువాత నక్సలైట్ల దురాగతాలకు సంబంధించి ఫిర్యాదులు రావడంలేదని కూడా శ్రీ రామకృష్ణారావు తెలిపారు.

మిగిలిన నక్సలైట్ల సంఖ్యకూడా చాలా స్వల్పం అని ఏజెన్సీ ప్రాంతాలలో 13 మంది, కొస్తా ప్రాంతాలలో 15 మంది నక్సలైట్లు వున్నట్లు అంచనా వేయడం జరుగుతున్నదని ఎస్. పి. వెల్లడిచేశారు.

పార్వతీపురం గ్రామంలో 5 హత్యలకు కారణభూతుడని విశ్వసిస్తున్న ఇడ్డి శ్రీరాములు అనేవ్యక్తి శ్రీకాకుళం తాలూకాలో జరిగిన పోరాటంలో మరణించాడని అయన వెల్లడించాడు.

మద్రాసు రేవులో కార్మికుల సమ్మె

మద్రాసు, ఆగస్టు 22— మద్రాసురేవులో కార్మికుల సమ్మె వల్ల ముడి ఇనుముతో వస్తున్న ఓడను కాకినాడ రేవుకు మళ్ళించడం జరిగింది.

1970 వ సంవత్సరానికి బోనస్ చెల్లించనందుకు నిరసనగా కార్మికులు చేస్తున్న సమ్మె నేటి మూడవ వారంలో ప్రవేశించింది. 2000 మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. డాక్ లేబర్ బోర్డుకు, కార్మిక సంఘాలకు మధ్య జరిగిన చర్చలు ఇంతవరకు ఫలించలేదు.

బంగ్లాదేశ్ సమస్యపట్ల సోవియెట్ వైఖరి

రాజకీయ పరిష్కారం ముఖ్యమని పాకిస్తాన్ ప్రత్యేకదూతకు చెప్పగలదని పరిశీలకులభావన

మాస్కో, ఆగస్టు 22—

పాకిస్తాన్ ప్రెసిడెంట్ ప్రత్యేకదూత మాస్కో పర్యటనను, సోవియెట్ యూనియన్, తూర్పు బెంగాల్‌పై రాజకీయ పరిష్కారం ఆవశ్యకతను వివరించడానికి వినియోగించుకోవచ్చునని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

సెప్టెంబర్‌లో మాస్కో సందర్శించనున్న పాకిస్తాన్ దూత తమ దేశ పరిస్థితులను గురించి, వైఖరిని గురించి వివరణ చెప్పుకొనడానికి బదులు, తమ దేశానికి సోవియెట్ సహాయం కొనసాగించేటట్లు ఒప్పించడానికి ప్రయత్నించవచ్చునని తెలుస్తున్నది.

ప్రత్యేక దూత పర్యటనను సోవియెట్ యూనియన్ మర్యాదకొనసమే అంగీకరించి వుండవచ్చునని తెలుస్తున్నది. పాకిస్తాన్ ఆశలను పోషించడానికిగాని, పాకిస్తాన్ పరిస్థితులను ప్రోత్సహించడానికిగాని రష్యా ప్రయత్నిందదోదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

బంగ్లా ప్రజల హక్కులను గురించి దంతోపాటు తూర్పు బెంగాల్ సమస్యకు పూర్తి రాజకీయ పరిష్కారం కనుగొనాలని క్రెమ్లిన్ నాయకులు పాకిస్తాన్ దూతను కోరగలరని అనుకుంటున్నారు.

యాహ్యాఖాన్ విధానాలపట్ల మాస్కో ఆగ్రహంగల్గి గతవారం మొదట్లో వెల్లడించారు.

ప్రత్యేక దూత చెప్పే అంశాలను శ్రద్ధగా విన్నప్పటికి, రహమాన్ వంటి ప్రముఖనాయకుల విచారణవల్ల తీవ్ర పరిస్థితులు ఏర్పడగలవని మాస్కో హెచ్చరించే అవకాశం వున్నదని తెలుస్తున్నది

శరణార్థులకు అంతరాతీయ సహాయ సంఘం తోడ్పాటు

న్యూయార్క్, ఆగస్టు 22— తూర్పు బెంగాల్ శరణార్థుల సహాయక చర్యలలో భాగంగా అంతర్జాతీయ సహాయక సంఘం భారతదేశంలోని శరణార్థుల శిబిరాలవద్ద పది కొత్త పాఠశాలలను, ఒక శిశు సంక్షేమ కేంద్రాన్ని ప్రారంభించింది.

తాము 24 పాఠశాలలలో 342 మంది ఉపాధ్యాయులకు ఉద్యోగావకాశాలు కల్పించామని, 143 మంది డాక్టర్లను నియమించామని అంతర్జాతీయ సంఘం మాడీ అధ్యక్షురాలు శ్రీ డ్యూస్ చెప్పారు.

నిక్సన్‌చే కమిటీ నియామకం

తూర్పు బెంగాల్ శరణార్థులకు ప్రభుత్వ సహాయక చర్యలకు తోడ్పడే నిమిత్తం నిపుణులతో ప్రెసిడెంట్ నిక్సన్ ఒక కమిటీని నియమించారు.

ఈ కమిటీ అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అధికారి మారిస్ విలియమ్స్ అధ్యక్షతన సమీక్షిస్తుంది.

ప్రపంచం బ్యాంకి బృందం

కాలికట్, ఆగస్టు 22— నక్సలు బెంగాల్ ఆర్థిక వ్యవస్థపై శరణార్థుల రాకవల్ల ఏర్పడిన ప్రభావాన్ని అంచనా వేయడానికి వచ్చిన ప్రపంచం బ్యాంకి అధ్యయనబృందం తూర్పు బెంగాల్ శరణార్థుల శిబిరాలను సందర్శించింది.

ఆదుగురు సభ్యులుగల ఈ బృందంవారు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపారు.

తూర్పు జర్మనీ ప్రతినిధివరం నాయకుని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22— ప్రజల అభీష్టం ప్రకారం ప్రజా ప్రతినిధులతో సంప్రతించి, తూర్పు బెంగాల్ సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనవలసి బంగ్లా సంక్షోభం సమసిపోతుందని తూర్పు జర్మనీ పార్లమెంటరీ ప్రతినిధివర్గం నాయకుడు ప్రొఫెసర్ విలిర్ చెప్పారు.

ప్రత్యేక బంగాదేశ్ కావాలన్న ప్రజల కోరికను మీరు బలపరుస్తారా అని ఎన్నిసార్లు, తూర్పు బెంగాల్ ప్రజల కోరికను మాము గౌరవించగలమని ఆయన అన్నారు.

అందంచందంలేని హైదరాబాద్ నగరం

కేంద్రమంత్రి శ్రీ గుజ్రాల్ వ్యాఖ్య

హైదరాబాద్, ఆగస్టు 22— "ఒక పద్ధతి లేకుండా కట్టిన భవనాలతో నిండిన హైదరాబాద్ నగరం చాలా అందవికారంగా వున్నది. నేను నగరమంతా కలియతిరిగినా ఒక్క సుందరమైన భవనంకూడా నాకు కనిపించలేదు." అని కేంద్ర గృహనిర్మాణమంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ ఇక్కడి ఒక సభలో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు.

"అయితే బోసిగావున్న రోడ్లప్రక్కన చెట్లను పెంచడం ద్వారా నగరాన్ని సుందరంగా మార్చవచ్చు" నని ఆయన సూచించారు.

రామమోహనరాయ్ ద్వితీయ శతజయంతి

ఉత్సవ కమిటి నెలకొల్పడానికి ముఖ్యమంత్రికి మెమొరాండం

హైదరాబాద్, ఆగస్టు 22— శ్రీ రాజా రామమోహనరాయ్ ద్వితీయ శతజయంతి ఉత్సవాలను తగినరీతిలో నిర్వహించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ భావనసభ్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు, భావనమంత్రి సభ్యులు శ్రీ అక్కిరి కోటయ్య ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం అందజేశారు.

ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బి. గోపాల రెడ్డి, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీ ఎన్. భగవాన్‌దాస్, శ్రీ ఎల్. మాలకొండయ్య ఈ కమిటీలో వుండడానికి అంగీకరించినట్లు శ్రీ అక్కిరి కోటయ్య తెలిపారు.

హైదరాబాద్, ఆగస్టు 22— పట్టణ ప్రాంతాలలో అమల్లో వున్న సీలింగ్ విధింపడానికి ప్రజల సాక్ష్యాన్ని రికార్డు చేయడానికి ఇందుకు సంబంధించిన కమిటీవారు ఆగస్టు 27 వ తేదీన వరంగల్లు వస్తారు. వరంగల్లు, ఖమ్మం, కరీంనగర్, నల్గొండ జిల్లాలకు సంబంధించిన సాక్ష్యాలను వీరు పరిశీలిస్తారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ విచారణ జరుగుతుంది.

ఆకాశవాణి

మంగళవారం ఆగస్టు 24

విజయవాడ

ఉ॥ 6.00 సుప్రభాతం, 6.10 గణేశ స్తుతి, 7.15 లయవిన్యాసం, 7.30 వాద్యబృందం, 7.45 సంగీత కథన, 8.20 పి. ముదిరామయ్య: వయోలిన్, మ॥ 11.45 చిత్రతరంగిణి, 12.40 కార్మికుల కార్యక్రమం, 1.20 చిత్రతరంగిణి, 1.30 వినాయక చవితి: దేశదేశాలలో సంప్రదాయాలు ప్రసంగం, 2.11 గణపతి కీర్తనలు, సా॥ 5.30 పి. ముదిరామయ్య వయోలిన్, 6.15 పురాణ కాలక్షేపం, 6.30 కబ్బలత, 7.15 గట్టుమీద గణపతి, దూపకం, 7.45 యువ భారతి (ఆంగ్లం), 9.15 వి. సుబ్రహ్మణ్యం, పి. రామస్వామి వయోలిన్, కె. సీతారామ్ సమ్మేళనం.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 6.10 భక్తిరంజని, 6.45 గానమధుర, 7.15 సి.హెచ్. భాస్కర్: గ్రాత్రం, 7.45 భగవద్గీత: ఆగ్ల ప్రసంగం, 8.20 విజయవాడ వలె. మ॥ 12.40 కార్మికుల కార్యక్రమం, 1.10 వాద్యగోష్ఠి, 1.30 విజయవాడ వలె, 2.10 చిత్రసీమ. సా॥ 5.30 సి.హెచ్. భాస్కర్: గ్రాత్రం 6.30 ఇల్లు వాకిలి 7.00 అనగ అనగ కథానిక, 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.45 లలిత సంగీతం, 8.00 ఎరిపలు వత్రం, 8.15 చిత్రసీమ, 8.30 లయ విన్యాసం, 8.45 నాటిక, 9.15 విజయవాడ వలె.

హైదరాబాద్ - బి

ఉ॥ 6.30 మంగళధ్వని, 6.40 ఈశ్వర అల్లా తేరేనామ, 7.05 యువవాణి, 8.00 కిషోర్ అమోనకర్, మ॥ 2.00 హనన్ మహమ్మద్ కాష్ఠాలింగ్, 2.20 పిల్లిగానే, 2.30 శ్రీలకు (హిందీ), సా॥ 5.30 యువవాణి, 8.02 విరామ సంగీతం, 8.05 ప్రసంగం (హిందీ), 8.15 రేడియో న్యూస్ రీల్, 8.25 సుగం సంగీత్ 9.00 పిల్లిగానే, 9.30 ఉర్దూలో కార్యక్రమం.

మద్రాసు-ఎ

ఉ॥ 6.10 సుప్రభాతం, 6.35 సంగీతామృతం 7.00 తమిళమనం, ఇళై పాడల్‌గళ్, 7.25 విరామ సంగీతం, 7.30 సంగీతమంజరి 7.45 గ్రాత్రం. 9.04 చిత్ర గానం మ॥ 12.04 సర్వతి రామమూర్తి: గ్రాత్రం: 12.50 మెల్లిశై, 1.00 శ్రీలంక 2.10 టి. ఎస్. రామమూర్తి: గ్రాత్రం 2.30 కె. సుబ్రహ్మణ్యం: వీణ 3.04 టి. ఎస్. రామమూర్తి: గ్రాత్రం. సా॥ 5.04 6.30 వాద్యసంగీతం, 6.14 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు. 8.00 పుస్తక సమీక్ష. 8.15 సరస్వతి రామమూర్తి: గ్రాత్రం, 8.30 సంస్కృత కార్యక్రమాలు 9.15 అలత్తూర్ శ్రీనివాస అయ్యర్: గ్రాత్రం, 10.30 కె. సుబ్రహ్మణ్యం: వీణ.

మద్రాసు — బి

ఉ॥ 6.40 మంగళధ్వని, 7.15 సంగీత మంజరి: ఎల్.ఆర్. ఈశ్వరి, 7.25 మద్రాస్ ఎ వలె, 7.45 వాద్యసంగీతం, మ॥ 12.40 వాద్యసంగీతం. 12.50 మద్రాసు ఎ వలె, సా॥ 6.05 మద్రాసు ఎ వలె. 6.30 వినాయకపూజ విశిష్ట ప్రసంగం; వి. నాగేశ్వరరావు, జానపదగేయాలు, 7.15 ఇంటింటరాయి. 8.15 రేడియో న్యూస్‌రీల్, 8.25 ఇంతర ప్రాంతసంగీతం. 9.15 స్పుట్‌నిక్.

మద్రాసు నగరానికి రెట్టింపు నీటి సప్లయి

మద్రాసు, ఆగస్టు 22— మొత్తం 21.3 కోట్ల వ్యయంతోకూడిన వీరణం ప్రాజెక్టును ప్రారంభించినప్పుడు మద్రాసు నగర పౌరులకు నీటిసప్లయి రెట్టింపుకాగలదు.

ప్రస్తుతం తలసరిరోజుకు 18 గ్యాలన్‌ల నీరు లభిస్తున్నది. దాన్ని 40 గ్యాలన్‌లకు పెంచడానికి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నారు.

వీరణం ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు మద్రాసు నగరానికి మంచినీటి సప్లయిరోజుకు 450 లక్షల గ్యాలన్‌లనుంచి 850 లక్షల గ్యాలన్‌లకు పెరుగుతుంది 1973 అక్టోబరు నాటికి ప్రాజెక్టు సమాప్తి కావచ్చు.



తిరుమల తిరుపతి దేవస్థానం సమర్పించు

శ్రీవేంకటేశ్వర వైభవం

నేడే చూచి తరించండి!

రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు. బట్టలను పరిశుభ్రంచేసే శక్తిని అత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను దగధగ మెరిపేటట్టు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అతి సున్నితమైన నిట్కా, సింథెటిక్ వస్త్రాలతో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

యఫ్‌సిఐ ఓ బ్రహ్మాండమైన సంస్థ

లేదా ఎరువులు, రసాయనాలను గురించి పూర్తి సహాయ. సహకారాలను పొందుటెట్లు?



యఫ్‌సిఐ స్వశక్తి మీదే ఆధార పడ్తోంది. ఇది పట్టి మాట కాదు. క్రియా రూపంలోనే అది కనిపిస్తోంది. కార్య కలాపాలన్నింటినీ ఓ చోటకు కూడదీసి పనిచేస్తుంది. యఫ్‌సిఐ సంస్థ ప్లానింగ్ & డెవలప్‌మెంట్ విభాగం ఎరువులు, రసాయనాల పరిశ్రమలకు పూర్తి సహాయం చేయగల స్థోమత దీనికుంది. బ్లూప్రింట్ నుండి సంస్థను ప్రారంభించే వరకూ కూడా తోడ్పడుతుంది.

యఫ్‌సిఐ అంత పెద్దది? ఒక్కసారి అది ఎంత పని చేపట్టగలదు? చెప్పమంటారా? యఫ్‌సిఐ వారి ప్లాంట్ & డెవ విభాగం ఓ ఏడాదిలో రెండు ఎరువుల ఫ్యాక్టరీలను పూర్తి చేయగలదు. ఒకే సారి 2 పెద్ద ప్రాజెక్టుల కార్య కలాపాలను చేపట్ట గలదు. వారి సంచార సాయిల్ టెస్టింగ్ యూనిట్ సహాయంతో మట్టిని పరీక్ష చేసి వివరాలు తెల్పుతుంది

రేటలిస్టుల (ఉత్ప్రేరకములు) విషయ సేకరణ యఫ్‌సిఐ ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ విదేశ సహాయం లేమీ లేకుండానే ఎరువుల పరిశ్రమలకు ముఖ్యంగా కావల్సి అనేక రకాల ఉత్ప్రేరకములను (కెటలిస్ట్) కనుగొని ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలో యిలా చేసే బహు కొద్ది సంస్థల్లో ఇదొకటి.

సంప్రతింపులసేవా సౌకర్యం యఫ్‌సిఐ కున్న సలహా సంప్రతింపుల విభాగం మీ ఎరువుల, రసాయనాల పరిశ్రమల్లో ఉత్పత్తి సమయంలో తలెత్తే ఎలాంటి సమస్యల నైనా అయితే పరిష్కరిస్తుంది.

ఫెర్టిలైజర్ పరిజ్ఞానంలో స్వయం సమృద్ధికి చేయూత

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌ది

FCI

RAS/FCI-IND-369 TE

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao.